జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528

రంగారెడ్డి | బుధవారం 6 మే 2026 | సంపుటి : 16 | సంచిక : 282 | పేజీలు : 8 వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com






## శంషాబాద్ లో అక్రమ మైనింగ్‌పై హైడ్రాధికారులు

# ఉక్కు పాదం

భారీ పోలీసు బందోబస్తు మధ్య కొత్వాల్ గూడ, వట్టినాగులపల్లిలో హైడ్రా ఆపరేషన్

క్రషర్ ప్లాంట్లు, ఆర్ఎంసి ప్లాంట్ల కూల్చివేతలు

ఆర్ఎంసి ప్లాంట్ల యజమానులకు హైడ్రాధికారుల మధ్య వాగ్వాదం తోపులాట

ఒకరోజు సమయం కావాలని హైడ్రాను కోరిన ఆర్ఎంసి ప్లాంట్ల నిర్వాహకులు

అంగీకరించి వెళ్లిపోయిన హైడ్రా అధికారులు.. బినామీ పేర్లతో క్రషర్ ప్లాంట్లు





# ఆధునిక పద్ధతులతో దిగుబడి పెంచుకోవాలి

## చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

## చేవెళ్లలో ఘనంగా రైతు వారోత్సవాలు

**చేవెళ్ల, మే 5(ప్రజా జ్యోతి):**

రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించి దిగుబడిని పెంచుకోవాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న రైతు వారోత్సవాల్లో భాగంగా మంగళవారం చేవెళ్లలో డివిజన్ స్థాయి కార్యక్రమం ఘనంగా జరిగింది. రంగారెడ్డి జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో చేవెళ్ల మండలంలోని అట్లాస్ మినీ ఫంక్షన్ హాల్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి పాల్గొని రైతులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతులకు అనేక ప్రోత్సాహక పథకాలు అందిస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకుని ఆధునిక పద్ధతులతో సాగు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ఉద్యాన శాఖ అధికారులు రైతులకు అందుబాటులో ఉన్న పథకాల వివరాలను వివరించారు. ఉద్యాన విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు ఆధునిక వ్యవసాయ సాంకేతిక పద్ధతులపై అవగాహన కల్పించారు. డ్రిప్ సాగు విధానాలు, ఆటోమేషన్ పరికరాలు మరియు ఇతర ఆధునిక సాంకేతిక పరికరాలపై ప్రదర్శనలు నిర్వహించగా రైతులు ఆసక్తిగా వీక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు చింపుల సత్యనారాయణ, ఆర్డీవో పార్థసింహారెడ్డి, చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ సమతా వెంకట్ రెడ్డి, మొయినాబాద్ మున్సిపల్ చైర్మన్ సోనియా దర్శన్, శంకర్పల్లి, ముడిమ్యాల, శంకర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి, చేవెళ్ల ఏడిఏ సురేష్ బాబు ఉద్యాన విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు జ్యోతి, సంతోషిని, కృష్ణవేణి చేవెళ్ల ఉద్యాన అధికారి కీర్తి కృష్ణ, చేవెళ్ల షాబాద్ శంకర్పల్లి మొయినాబాద్ వ్యవసాయ అధికారులు శంకర్ లాల్, విజయచంద్ర చైతన్య అనురాధ, వ్యవసాయ విస్తరణ అధికారులు షాబాద్ ఉద్యాన విస్తరణ అధికారి బలరాం, చేవెళ్ల తహసిల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవోలు జనార్దన్ రెడ్డి, హిమబిందు వ్యవసాయ, విస్తరణాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# టీ.ఆర్.ఎస్ కార్యాలయంలో యువ నాయకుడికి ఘన స్వాగతం

**అల్వాల్, మే 5(ప్రజా జ్యోతి)**

ఈ రోజు హైదరాబాద్‌లో టీ.ఆర్.ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత కార్వాన్ నియోజకవర్గానికి చెందిన యువ నాయకుడు వరికుప్పల గంగాధర్ పార్టీ కండువా కప్పి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారమే తమ పార్టీ యొక్క ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం తాము ఎల్లప్పుడూ కట్టుబడి పనిచేస్తామని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో పార్టీ కార్యకర్తల పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపారు. అలాగే పార్టీ బలోపేతానికి యువత, మహిళల పాత్ర అత్యంత కీలకమని కవిత వెల్లడించారు. ప్రతి కార్యకర్త ప్రజలతో మమేకమై పనిచేస్తేనే పార్టీ మరింత బలపడుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా యువ నాయకుడు వరికుప్పల గంగాధర్ మాట్లాడుతూ, పార్టీ సిద్ధాంతాలను బలపరచేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కార్వాన్ నియోజకవర్గంలో పార్టీకి మరింత బలం చేకూరేలా కృషి చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గ ప్రజలతో సన్నిహితంగా మమేకమై, వారి సమస్యలను ఎప్పటికప్పుడు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, తక్షణ పరిష్కారం కల్పించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.




# తాగునీటి సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు చేపట్టాలి

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్ మే 5.( ప్రజా జ్యోతి ):**

కాప్రా సర్కిల్ వ్యాప్త కాలనీలలో అంతరాయం లేకుండా నాణ్యంగా నీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలనిఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జలమండలి అధికారులను ఆదేశించారు. కుషాయిగూడ డివిజన్ పరిధిలోని కాలనీలలో గత 15 రోజులుగా అస్తవ్యస్తంగా నీటి సరఫరా జరుగుతుందని తాగేందుకు చుక్క నీళ్లు దొరక్క జనం అవస్థలు పడుతున్నారని వివరిస్తూ కాలనీ కమిటీల సమాఖ్య సిసిఎస్ ప్రతినిధులు మంగళవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోర్లు ఎండి కుటుంబాలు నల్ల నీటిపైనే ఆధారపడి ఉన్నారన్న విషయాన్ని గుర్తిరెగి అంతరాయం లేకుండా నీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని జలమండలి డీజిఎం హర్షితకు సూచించారు. కుషాయిగూడ డీమార్ట్ దగ్గర లీకేజీ అయిన పైపులైన్ కు మరమ్మతులు చేయించి గతంలో మాదిరిగా నీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీల సమాఖ్య సిసిఎస్ అధ్యక్షులు ఎంపల్లి పద్మా రెడ్డి, నాయకులు నేమూరి మహేష్ గౌడ్, సిసిఎస్ ప్రతినిధులు గంప కృష్ణ, జై కృష్ణ, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## సొసైటీ చైర్మన్ల -డైరెక్టర్ల పదవీకాలం పొడిగింపు

- సొసైటీ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి



**బషీరాబాద్ మే 5 (ప్రజా జ్యోతి)** పిఎసిఎస్ చైర్మన్ ల డైరెక్టర్ల పదవి కాలం పోడగిస్తూ ప్రత్యేక కమిషనర్ ఉత్తర్వులు జారీ చేసింది. గత ఫిబ్రవరి 14న పిఎసిఎస్ పాలక మండల పదవి కాలం పూర్తయింది. అధికారులు పర్సనల్ ఇన్చార్జిలుగా నియమిస్తూ ఉత్తరు జారీ చేసింది. అప్పట్లో హైకోర్టు లో పిటిషన్ వేశారు దీంతో కోర్టు పాత పాలకవర్గాన్ని తిరిగి యధావిధిగా కొనసాగించాలని కోర్టు తీర్పు ఇవ్వడంతో. మంగళవారం రోజు నవాంద్గి సొసైటీలో చైర్మన్ వెంకటరామిరెడ్డి డైరెక్టర్లతో సమావేశం నిర్వహించి మళ్లీ మన పదవి కాలము ముందుకు కొనసాగించిందని డైరెక్టులతో చైర్మన్ చెప్పడం జరిగింది. డైరెక్టర్లు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బి శ్రీనివాస్ రెడ్డి, రంగారెడ్డి, అశోక్ చంద్ర గౌతమ్, నారా గోపాల్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, గోపాల్, పాపమ్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 15 ట్రిప్పుల అక్రమ ఇసుక సీజ్

- తహశీల్దార్ సాహిదా బేగం వెల్లడి





**బషీరాబాద్ మే 5 ప్రజా జ్యోతి** :ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా నిల్వ ఉంచిన 15 ట్రిప్పుల అక్రమ ఇసుకను సీజ్ చేసినట్టు తాసిల్దార్ సాహిదా బేగం తెలిపారు. వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం జీవన్గి -కర్ణాటక సరిహద్దులోని కాగ్న నది సమీపంలో శ్రీనివాస్ రెడ్డి గోశాల నిర్మాణం చేపడుతున్న ప్రాంతంలో ఈ ఇసుకను డంపింగ్ చేసినట్టు గుర్తించారు. సంబంధిత అనుమతులు లేకుండా నిల్వ ఉంచిన 15 ట్రాక్టర్ల ఇసుకను అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు ఆమె పేర్కొన్నారు. అక్రమ ఇసుక రవాణా నిలువలపై కఠిన చర్యలు కొనసాగుతాయని తహసిల్దార్ హెచ్చరించారు. అక్రమ ఇసుక తరలిస్తున్నారని గ్రామస్తులు తహసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది మండలంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ తెలిపారు.

## బూత్ స్థాయిలో బలోపేతం కావాలి - డా. మెతుకు ఆనంద్




**వికారాబాద్ మే 05 (ప్రజా జ్యోతి):** బూత్ లెవెల్‌లో పార్టీ కార్యకలాపాలు మరింత యాక్టివ్‌గా ఉండాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఆనంద్ బిఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం ఎన్నెపల్లిలోని వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వికారాబాద్ మునిసిపాలిటీకి చెందిన ముఖ్య నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. సమావేశంలో సమగ్ర సభ్యత్వ నమోదు, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్), కమిటీల నిర్మాణం వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. భవిష్యత్ కార్యాచరణపై నాయకులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎస్ ఈడబ్ల్యూఐడీసీ మాజీ చైర్మన్ నాగేందర్ గౌడ్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్





**రాజేంద్రనగర్, మే 05 (ప్రజా జ్యోతి)** రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని, తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మంగళవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవుపల్లి లోని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నివాసానికి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వచ్చి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రజా సేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని స్పీకర్ ఆకాంక్షించారు. తమ నివాసానికి వచ్చి శుభాకాంక్షలు తెలిపిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం శంషాబాద్ మండలం మాజీ జడ్పిటిసి నీరటీ తన్విరాజ్ దంపతులు,నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ దూడల వెంకటేష్ గౌడ్, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు పుష్పగుచ్చం అందజేసి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఇండ్ల కేటాయింపులో డబుల్ మోసం

-నామమాత్రంగా అధికార యంత్రాంగం

-నిర్ణయ అధికారాలన్నీ జీఎంకే ట్రస్ట్ కు

-లక్కీ డ్రాతో బట్టబయలైన డబుల్ బెడ్‌రూం ఇండ్ల ఎంపిక

-తీవ్రంగా వ్యతిరేకించిన సిపిఎం, పి డి ఎస్ యు



తాండూరు మే 5 ప్రజా జ్యోతి:- తాండూరు పట్టణం లోని డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణి వ్యవస్థను జీఎంకే ట్రస్ట్ కు కేటాయించడం ప్రభుత్వ విధానానికి పూర్తిగా విరుద్ధమని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాస్, పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్ ఆందోళన వ్యక్తపరిచారు. పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని ఒక ప్రైవేట్ ట్రస్ట్ (జీఎంకే ట్రస్ట్)కు బాధ్యతలు అప్పగించడం ఏమిటని ప్రశ్నించారు. ఇండ్ల కేటాయింపులో అధికార యంత్రాంగానికి సంబంధం లేకుండా ఏకధిపత్య నిర్ణయంతో లక్కీ డ్రా విధానాన్ని అమలు చేయడం సరైన పద్ధతి కాదన్నారు.

ఇట్టి లక్కీ డ్రా విధానంలో ఒకే సామజిక వర్గానికి ఇండ్లు రావడం ఏమిటని గుర్తు చేశారు. ప్రభుత్వ అధికారులు ఇప్పటికే ఇంటింటి సర్వే నిర్వహించి అర్హులైన పేద కుటుంబాల జాబితాను సిద్ధం చేశారని చెప్పారు. అనాధికారికంగ ప్రభుత్వ అధికారుల సర్వేను పూర్తిగా పక్కనబెట్టి సుమారు 400 మంది జీఎంకే ట్రస్ట్ సభ్యులను అర్హులుగా ప్రకటించడం ఇది చట్ట విరుద్ధమన్నారు. ఆ జాబితాలో నుండి 200 మందిని లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసి టోకెన్లు ఇవ్వడం పూర్తిగా అనుమానా స్పదంగా ఉందన్నారు. ఈ ప్రక్రియలో ఎస్సీ ,ఎస్టీ , బీసీ, మైనారిటీ వర్గాలను పక్కన పెట్టి ఇష్టానుసారంగా వ్యవహరించిన తీరును ప్రజలు ప్రశ్నిస్తున్నారని చెప్పారు. ఇది సామాజిక అన్యాయం కాదని వ్యతిరేకించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ఈ వర్గాలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉన్నప్పటికీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా సరైన విదంగా లేని ఎంపిక విధానం చేయడంలో అర్థం లేదన్నారు. డబుల్ బెడ్‌రూం ఇండ్ల ఎంపికలో ఈ లక్కీ డ్రా ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికే ప్రభుత్వం నిర్వహించిన సర్వేలో గుర్తించిన అర్హులైన పేద నిరాశ్రయ కుటుంబాలకు మాత్రమే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయిం చాలని డిమాండ్ చేశారు. ఇట్టి ఎంపిక ప్రక్రియను వెతికిస్తూ ఈనెల 8న తాండూరు మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన ధర్నా చేపడతామని హెచ్చరించారు.

## పరిగి మండల బీఆర్ఎస్ సర్పంచుల సంఘం కార్యవర్గం నియామకం





**పరిగి, మే 05 (ప్రజాజ్యోతి):**పరిగి మండల బీఆర్ఎస్ సర్పంచుల సంఘం నూతన కార్యవర్గాన్ని మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో నియమించారు. ఈ సందర్భంగా మండలంలోని పలువురు సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సంఘం అధ్యక్షుడిగా మిట్టకోడూరు గ్రామానికి చెందిన పి. మాణిక్యం ఎంపిక కాగా, ఉపాధ్యక్షులుగా లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన జి. హమ్మయ్య, రంగంపల్లి గ్రామానికి చెందిన కె. అశోక్ ఎంపికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా కుదావంద్‌పూర్ గ్రామానికి చెందిన ఎం. యాదయ్య, సంయుక్త కార్యదర్శిగా చిట్యాల్ గ్రామానికి చెందిన సి. రాజు, కోశాధికారిగా రగాపూర్ గ్రామానికి చెందిన ఎ. శ్రవంతి రాంచందర్ బాధ్యతలు స్వీకరించారు.

కార్యవర్గ సభ్యులు, సలహాదారులుగా రంగాపూర్‌కు చెందిన కె. మందాకిని అరవింద్‌రావు, రూప్‌ఖాన్‌పేట్‌కు చెందిన అంజిలమ్మ రాంచందర్, బసిరెడ్డిపల్లికి చెందిన మంజుల శ్రీశైలం, సైదుపల్లికి చెందిన మంజుల శ్రీనివాసు, బర్కత్ పల్లి కి చెందిన పి. భ్రమరంభ విశ్వనాథం, పేటమాదారంకు చెందిన జె. యద్ భూషన్ రెడ్డి, నారాయణ్‌పూర్‌కు చెందిన ఎం. సత్యనారాయణ రెడ్డి, ఇబ్రహీంపూర్‌కు చెందిన బి. ఆశప్ప, తొండపల్లికి చెందిన జి. కృష్ణ, రాపోల్‌కు చెందిన వై. హేమలత, మాధారంకు చెందిన బి. రాములు తదితరులు నియమితులయ్యారు.

ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అభినందిస్తూ, గ్రామాల అభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారానికి సంఘం సమిష్టిగా పనిచేయాలని సూచించారు.

## ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం కు శుభాకాంక్షలు తెలియజేసిన తలకొండపల్లి యువ నాయకుడు పెరుమాండ్ల సురేష్ దీ,ఇది



**ఉప్పల్,మే 5,( ప్రజా జ్యోతి ):** కాంగ్రెస్ ప్రభుత్వం గవర్నర్ కోట కింద ఎమ్మెల్సీలుగా నామినేట్ చేస్తూ రాష్ట్రం మంత్రివర్గం సిఫార్స్ చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గవర్నర్ ను కలిసి ఎమ్మెల్సీల అభ్యర్థిత్వాల ఆమోద విజ్ఞప్తి మేరకు వారు చేసిన సేవలను గుర్తించి గవర్నర్ కోట లో శివ ప్రతాప్ శుక్ల ఆమోదం తెలుపడంతో ఎమ్మెల్సీలుగా ఎన్నికైన మంత్రి అజారుద్దీన్, టిజెఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం అధికారికం గా ప్రమాణ స్వీకారోత్సవ బాధ్యతలు స్వీకరించిన శుభ సందర్భంగా వారికి ప్రత్యేకమైన శుభాకాంక్షలు తెలియజేస్తూ... ప్రజాసేవలో వారి అనుభవం రాష్ట్ర అభివృద్ధికి మరింత దోహదపడతాయని శాసనమండలిలో వారి సేవలు ప్రజల ఆశయాలకు అనుగుణంగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ.. వారిని తలకొండపల్లి యువ నాయకుడు పెరుమాండ్ల సురేష్ దీ,జుుఁ హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## సాయి చిత్ర నగర్ డ్రైన్ లైన్ పనులను పరిశీలించిన కంది శ్రవణ్ రెడ్డి





**ఉప్పల్, మే 5,( ప్రజా జ్యోతి ) :**ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు రామంతాపూర్ పెద్ద చెరువు సమీపంలోని హబ్సీగూడ డివిజన్కు చెందిన సాయి చిత్ర నగర్ లో కొనసాగుతున్న డ్రైన్ లైన్ పనులను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి పరిశీలించారు. పనులు నెమ్మదిగా కొనసాగడం వల్ల తాము ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాలనీ వాసులు ఫిర్యాదు చేయడంతో వెంటనే కాంట్రాక్టర్, సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడారు వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో వీలైనంత త్వరగా నాలా పనులు పూర్తి చేయాలని, కాలనీ వాసులకి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. నాలా నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు.

ఈ కార్యక్రమంలో హబ్సీగూడ డివిజన్ ప్రెసిడెంట్ గన్నారం విజయ్ కుమార్, ధర్మా నాయక్, కిషన్ నాయక్, లక్ష్మా రెడ్డి, మురళీ ముదిరాజ్, మాలు నాయక్, గుండు రాజన్న, వాసు నాయక్, సుమన్ నాయక్, సాయి కిరణ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## నూతన డీజీపీ, హైదరాబాద్ కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే శ్రీగణేష్

పదవీకాలం విజయవంతంగా సాగాలని శుభాకాంక్షలు






**బోయిన్ పల్లి, మే 5.(ప్రజా జ్యోతి):**కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ మంగళవారం తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా నియమితులైన సి.వి. ఆనంద్ ని, హైదరాబాద్ జిల్లా నూతన కలెక్టర్‌గా నియమితులైన ప్రియాంక అల ని వారి కార్యాలయాలలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజాసేవలో వారు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ రాష్ట్రానికి, ముఖ్యంగా హైదరాబాద్ నగరానికి మరింత మెరుగైన పాలన అందించాలని ఆకాంక్షించారు. వారి పదవీకాలం విజయవంతంగా సాగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.

## ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్

- అంజయ్య నగర్‌లో భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా వేడుకలు



**బోయిన్ పల్లి, మే 5.(ప్రజా జ్యోతి):** హస్మత్‌పేట్ 264వ డివిజన్ అంజయ్య నగర్‌లో మక్కల సత్యనారాయణ నివాసంలో నిర్వహించిన ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మక్కల సత్యనారాయణ, ముద్దం నరసింహ యాదవ్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కోమటి బాలరాజ్, కృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మట్టి శ్రీనివాస్, రాజు గౌడ్, అశోక్, కుమ్మరి బాలరాజ్, వెంకటేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్



**బోయిన్ పల్లి, మే 5.(ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్‌పల్లి గంగపుత్ర సంఘంలో నిర్వహించిన వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖశాంతులతో నిండాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ముద్దమన్న మిత్ర బృందం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు మండలానికి రానున్న ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి

- కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్



**యాచారం, మే 05 (ప్రజాజ్యోతి):** నేడు యాచారం మండలానికి ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి రానున్నట్లు కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ.. నేడు వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలకు ఎమ్మెల్యే రానున్నారని చెప్పారు. గడ్డ మల్లయ్య గూడ, గుణగల్ లో వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలతో పాటు మండల కేంద్రంలోని సాయి శరణం గార్డెన్స్ లో అర్హులైన 310 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అర్హులైన లబ్ధిదారులంతా అధిక సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# సాగు విధానంలో మార్పుల్ని అనుసరించాలి

- రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి
- రైతు సంక్షేమ పథకాల ఆవశ్యకతపై రైతు వారోత్సవాలు
- మండల కేంద్రంలో పిఎసిఎస్ లో రైతు వారోత్సవాలు
- ఉద్యాన పంటలు, ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన
- రైతులు ఉద్యాన పంటలకే అధిక ప్రాధాన్యత ఇవ్వాలి
- దళారులను నివారించకపోతే అధికారులపై చర్యలు
- రైతు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి





**యాచారం, మే 05 (ప్రజాజ్యోతి):** రైతులు ఆయిల్ ఫామ్ పంటలను సాగు చేయడం ద్వారా అధిక ఉత్పాదకతతో పాటు అధిక లాభాలు పొందవచ్చని రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి చెప్పారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని పిఎసిఎస్ లో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతు వారోత్సవాలు నిర్వహించారు. ఉద్యాన పంటల సాగు ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం పెంపుదల ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కోదండ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం వ్యవసాయ రంగంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను రైతులకు సమగ్రంగా తెలియజేయాలన్నదే రైతు వారోత్సవాల ఉద్దేశం అన్నారు. రైతులు ప్రధానంగా ఉద్యాన పంటలకే అధిక ప్రాధాన్యతను ఇవ్వాలని చెప్పారు. రైతులు తక్కువ నీటి వనరులతో అత్యధిక దిగుబడులను ఇచ్చే పంటల్ని సాగు చేసుకోవాలన్నారు.
రసాయనిక ఎరువుల వాడకాన్ని నియంత్రించి సేంద్రియ ఎరువుల వినియోగాన్ని ఎక్కువగా పెంచాలన్నారు. సేంద్రీయ పద్ధతుల్లో రైతులు పంటలను సాగు చేయాలని చెప్పారు. కాలక్రమేణా వ్యవసాయ రంగంలో అత్యాధునిక మార్పులు చోటు చేసుకుంటున్నాయని మార్పులకు అనుగుణంగా సాగు విధానాన్ని అనుసరించాల్సిన అవసరం ఉందన్నారు. సాగులో మేలైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని వ్యవసాయ అధికారుల సలహాలు పాటించడంతో ఉత్పాదకతను పెంచుకోవచ్చు అన్నారు. రైతు బజార్లో దళారుల మోసాలను నియంత్రించకపోతే అధికారులపై చర్యలు తప్పవని ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను రైతులంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం కార్యక్రమంలో ఉద్యాన నివేదికను అధికారులు చదివి వినిపించారు. జిల్లా ఉద్యాన శాఖ రూపొందించిన కార్యక్రమాలతో పాటు ప్రభుత్వ పథకాలను ప్రదర్శించారు. అభ్యుదయ రైతులను సన్మానించారు. దృశ్య, శ్రవణ ప్రత్యక్ష ప్రసారాల ద్వారా రైతులకు శాస్త్రవేత్తలు కూరగాయల సాగుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రైతు కమిషన్ సెక్రెటరీ గోపాల్, ఆర్డిఓ అనంతరెడ్డి, డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ సరోజినీ దేవి,శాస్త్రవేత్తలు నిఖిల్, శ్రీకృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ నాగరాజు, డాక్టర్ ప్రవళిక, డీఏవో ఉషారాణి, డి హెచ్ ఎస్ ఓ కే సురేష్, డి ఎఫ్ ఓ పూర్ణిమ, ఏ డి ఏ సుజాత, ఏ డి హెచ్ ఆర్ ఐ, ఎంపీడీవోలు రాధారాణి, విజయలక్ష్మి,తాసిల్దార్ అయ్యప్ప, వ్యవసాయ అధికారి రవినాథ్ ,వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు అధికారులు తదితరులు పాల్గొన్నారు,

# పేదల దుకాణాలు తొలగించే ముందు ప్రత్యామ్నాయం చూపించాలి

**- కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**కూకట్ పల్లి, మే 05 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని భరత్ నగర్ కాలనీ లో స్థానికుల ఫిర్యాదు మేరకు పర్యటించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు రోడ్ల విస్తరణ, ఆక్రమణల తొలగింపు పేరుతో నిరుపేదల జీవనాధారాలను ఏకపక్షంగా తొలగించవద్దని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులను ఆదేశించారు. నిరుపేదల దుకాణాలను తొలగించే ముందు వారికి ప్రత్యామ్నాయంగా మరో చోట వ్యాపారం చేసుకునే అవకాశం కల్పించి అప్పుడే దుకాణాలు తొలగించాలని అధికారులకు సూచించారు. తెల్లవారగానే జేసీబీలు పెట్టి రోడ్ల పక్కన ఉన్న చిరు వ్యాపారుల షెడ్లు, తోపుడు బండ్లు కూల్చివేయడం సరికాదు" అని సి యం సి కమీషనర్ సృజన్ కి ఫోన్ లో మాట్లాడి ఎమ్మెల్యే అధికారులకు స్పష్టం చేశారు.దుకాణాలు తొలగించే ముందు వ్యాపారులకు తెలియపరచి నోటీసులు ఇవ్వడము, సరి అయినా గడువు ఇవ్వటం ద్వారా అందులో విలువైన వస్తువులు, పని ముట్లులు తీసుకొని జాగ్రత్త పరుచుకొంటారు, తద్వారా కొంత నష్టపోకుండా ఉంటారు అని అన్నారు. సమీపంలోనే వెండింగ్ జోన్ లేదా మార్కెట్ సమీపములో కేటాయించాలి. పునరావాసం కల్పించిన తర్వాతే పాత దుకాణాలను తొలగించాలి అని రోజువారీ కూలీపై ఆధారపడే కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయి అని తెలిపారు, "అభివృద్ధి అవసరమే, కానీ పేదల పొట్ట కొట్టి కాదు. 'గౌరవప్రదమైన అభివృద్ధి' జరగాలి. ఆక్రమణలు తొలగించండి, కానీ ముందు వారికి బతుకుదెరువు చూపించండి" అని కృష్ణారావు సూచించారు.



ఈ కార్యక్రమములో మాజీ కార్పొరేటర్లు పండాల సతీష్ గౌడ్, తూము శ్రావణ్ కుమార్, అంబటి శ్రీనివాస్, ఉమావతి, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హాఫీజ్ పేట్ డివిజన్‌లో మోదీ భారీ బహిరంగసభకు సన్నాహక సమావేశం

**శేరిలింగంపల్లి,మే 05 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్‌లో మే 10న నిర్వహించబడనున్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించబోయే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలనే ఉద్దేశంతో, హాఫీజ్ పేట్ డివిజన్,ఇంజనీర్ ఎంక్లేవ్ లో, హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది,ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అజిత్ కుమార్ సేనాపతి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ గౌడ్ గారు హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు,ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, మే 10న పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే ప్రధాని నరేంద్ర మోదీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయడం ప్రతి కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు, హాఫీజ్ పేట్ - మదీనాగూడా డివిజన్ నుండి అత్యధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు మహేష్ యాదవ్ , మాజీ కౌన్సిలర్ రమణయ్య , బీజేపీ జిల్లా గీతా సెల్ కన్వీనర్ రవి గౌడ్,బీజేపీ డివిజన్ మాజీ అధ్యక్షులు శ్రీధర్ రావు,బీజేపీ నాయకులు సత్యనారాయణ రాజు,పవన్,శ్రీశైలం కురుమ , హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు,ప్రసాద్ పాత్రో,డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి జగన్ గౌడ్,కార్యదర్శి సుబ్బారావు, ఓబీసీ మోర్చా డివిజన్ అధ్యక్షులు నరసింహ యాదవ్,ఓబీసీ మోర్చా డివిజన్ ప్రధాన కార్యదర్శి రాజు గౌడ్ , బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు మహేష్ గౌడ్,బీజేవైఎం డివిజన్ ప్రధాన కార్యదర్శి బాలరాజు,బీజేపీ నాయకులు రాంరెడ్డి , అశోక్ ముదిరాజ్,శేఖర్ ముదిరాజ్, అశోక్ , రవి ముదిరాజ్,మనోజ్ యాదవ్,సలీం రామారావు,యువ మోర్చా, ఓబీసీ మోర్చా నాయకులు,ఇతర మోర్చాల నాయకులు పాల్గొన్నారు.




## పట్టుపురుగుల పెంపకం ఉత్పత్తిపై రైతులకు అవగాహన



**తలకొండపల్లి మే05 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లాలో అవగాహన సదస్సు ఏర్పాటు చేసారు.కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పిలుపు మేరకు కొరింతకుంట జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత శుక్రు నాయక్ హాజరయ్యారు.ఈ సమావేశంలో వ్యవసాయ కమిషన్ మెంబర్ కేవీ రెడ్డి స్టేజిపైకి ఉత్తమ అవార్డు గ్రహీత శక్రు నాయక్‌ను పట్టు పురుగుల పెంపకము గురించి మాట్లాడమని కోరారు.ఈ సమావేశంలో ఏర్పాటు చేసిన పట్టు పరిశ్రమ స్టాల్ ఉపయోగించి రైతులకు పట్టు పరిశ్రమ ఎలా చేపట్టాలి,ఆదాయ,ఖర్చుల గురించి వివరించారు. దాదాపు సుమారు 20నిమిషాలు పంట సాగు చేస్తున్న విధానం,అన్ని క్లుప్తంగా రైతులకు వివరించినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా అధికారులు, రైతులు చాలా సంతృపి చెందినట్లు తెలిపారు.శుక్ర నాయక్‌ను వ్యవసాయ కమిషన్ మెంబర్ కేవీ రెడ్డి అభినందించారు.శక్రు నాయక్ యొక్క సేవలు నాగర్‌కర్నూల్ జిల్లాకు ఎంతో అవసరమని తెలిపారు.

## శ్రామిక శక్తి అవార్డు" అందుకున్న శరగడం నర్సింగరావుకు కాంగ్రెస్ నేతల అభినందనలు



**కుత్బుల్లాపూర్ మే 5(ప్రజా జ్యోతి ):** టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి శరగడం నర్సింగరావు "శ్రామిక శక్తి అవార్డు"లభించిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , టీపీసీసీ లేబర్ సెల్ చైర్మన్ శ్రీ ఆర్. ప్రకాష్ గౌడ్ మరియు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హనుమంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా శరగడం నర్సింగరావు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శ్రీ హనుమంత్ రెడ్డి ఆయనకు శాలువా కప్పి సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సభ్యుల సంక్షేమమే లక్ష్యం -- అడ్మిన్ డీసీపీ అన్నపూర్ణ





**శేరిలింగంపల్లి, మే 05 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ పోలీస్ పరిధిలోని హోం గార్డ్స్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ మొదటి జనరల్ బాడీ మీటింగ్ మంగళవారం నాడు సైబరాబాద్ సీపీ ఆఫీస్ లో ఆడిటోరియం లో నిర్వహించారు. ఈ సమావేశంలో సొసైటీ కార్యకలాపాలు, సభ్యుల సంక్షేమం, భవిష్యత్ ప్రణాళికలు, ఆర్థిక వ్యవహారాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు.అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ మాట్లాడుతూ... రాష్ట్రంలోని మొట్టమొదటి గా ఏర్పాటు చేసిన సైబరాబాద్ హోం గార్డ్స్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ మంచి స్థాయిలో పనిచేస్తోందన్నారు. సభ్యులకు అన్ని విషయాలను పారదర్శకంగా తెలియజేయాలనే ఉద్దేశంతోనే ఈ సమావేశం నిర్వహించామని చెప్పారు.సొసైటీకి సభ్యుల నుంచి మంచి సహకారం లభిస్తోందని,ఇదే విధంగా కొనసాగించాలని సూచించారు.సభ్యుల సంక్షేమానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టి, అవసరమైన తీర్మానాలను అమలు చేస్తామని తెలిపారు. సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్ సహకారంతో సొసైటీ విజయవంతంగా నడుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సైబరాబాద్ కోపరేటివ్ సొసైటీ ఇంచార్జి ఎస్సై మల్లేశం తీర్మానాలు ప్రవేశపెట్టారు.ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, అడ్మిన్ ఏడీసీపీ ఎఫ్. రెహమాన్, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ ఏడీసీపీ షమీర్, హోంగార్డ్స్ వెల్ఫేర్ ఆర్ఐ విజయానంద్, సైబరాబాద్ కోపరేటివ్ సొసైటీ ఇంచార్జి ఎస్సై మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## యాసిన్ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



**కూకట్ పల్లి, మే 05 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు యాసిన్ జన్మదినం సందర్భంగా శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ మంగళవారం ఆయనను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ యాసిన్ ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఆయనకు మంచి ఆరోగ్యం, ఆయురారోగ్యాలు కలగాలని కోరుతూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నవోదయకు ఎంపికైన మడ్డి ఆర్యన్



**యాచారం, మే 05 (ప్రజ జ్యోతి):** : జవహర్ లాల్ నవోదయ విద్యాలయానికి మండల పరిధిలోని మేడిపల్లి గ్రామానికి చెందిన మడ్డి ఆర్యన్ అనే విద్యార్థి ఎంపికయ్యారు. నవోదయ విద్యాలయ సమితి రెండో విడత ఫలితాలను మంగళవారం విడుదల చేసింది. రెండో విడత ఎంపికలో భాగంగా ఆర్యన్ నవోదయ పాఠశాలకు ఎంపిక కావడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఆర్యన్ నిర్దేశించిన పాఠ్యాంశాలను పరీక్షకు అనుగుణంగా ప్రణాళిక బద్ధంగా చదవడం వల్లే ఎంపిక సాధ్యమైందని కుటుంబీకులు హర్షిస్తున్నారు. జిల్లా నవోదయ పాఠశాలకు ఆరవ తరగతి ప్రవేశానికి ఎంపికైన ఆర్యన్ పలువురు అభినందించారు.

## నేడు మంచాల యాచారం మండలాలలో ఎమ్మెల్యే పర్యటన

- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనకు



**ఇబ్రహీంపట్నం 05 ఏప్రిల్ ప్రజాజ్యోతి:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో నేడు బుధవారం అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే రంగారెడ్డి శంకుస్థాపనలు చేయనున్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని యాచారం, మంచాల మండలాలలో, స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పర్యటించి, పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసి, మంచాల మండలం అస్మత్ పూర్ గ్రామంలో "శ్రీ అభయ ఆంజనేయ స్వామి" విగ్రహ ప్రతిష్టా కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం యాచారం మండల కేంద్రంలోని సాయి శరణం గార్డెన్స్ లో పాల్గొని కళ్యాణ లక్ష్మి-షాదీ ముబారక్" చెక్కులు పంపిణి చేయనున్నట్లు తెలిపారు.

## గాజులరామరంలో అక్రమాలు కూల్చివేత



**కుత్బుల్లాపూర్ : మే 5** మంగళవారం ప్రజా జ్యోతి రెవిన్యూ అధికారులు ప్రభుత్వ భూమిలో నిర్మించిన నిర్మాణాలపై కొరడా ఝులిపించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, కుత్బుల్లాపూర్ మండలం, గాజులరామరం సర్వే నెంబర్ 329/1లో అక్రమ నిర్మాణాలు చేపట్టారని సమాచారం అందడంతో తహసీల్దార్ ఆదేశాలతో గ్రామ పాలన ఆఫీసర్ డి.విజయ్ కుమార్ ఆధ్వర్యంలో రెండు రూములు, మూడు బేస్మెంట్లను జేసిబి సహాయం కూల్చివేశారు. భవిష్యత్ లో అక్రమ నిర్మాణాలు చేపడితే సాహిచెదులేదని స్పష్టం చేశారు రెవెన్యూ అధికారులు.

## హామీ నిలబెట్టుకున్న సర్పంచ్ తిప్పని మాధవి రాంరెడ్డి.

- బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం





**చేవెళ్ల మే 5(ప్రజా జ్యోతి):** గ్రామపంచాయతి ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ రేగడి ఘనపూర్ గ్రామంలో సర్పంచ్ మానవతా దృక్పథంతో ముందుకొచ్చారు. గ్రామంలో బీదవారు ఆకస్మికంగా మరణించినప్పుడు ?11,000 ఆర్థిక సహాయం అందజేస్తామని ఇచ్చిన మాటను అమలు చేస్తూ, ఇటీవల మరణించిన ఓడే రామచంద్ర కుటుంబ సభ్యురాలు ఓడే లక్ష్మమ్మకు, బేగరి నర్సింహులు మరణించిన సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు కూడా ?11,000 చొప్పున సాయం చేశారు. సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు గ్రామపంచాయతి సభ్యులు కలిసి ఈ సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీను నెరవేరుస్తానని అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సర్పంచ్ తీసుకున్న ఈ నిర్ణయాన్ని అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు అవసర సమయంలో బీద కుటుంబాలకు ఎంతో తోడ్పాటుగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చెత్తను స్వచ్ఛ ఆటోలకే ఇవ్వండి

- మహిళలు సమాభివృద్ధిలో భాగం కావాలి

దోమలు పెరగకుండా యాంటీ లార్వాల్ చర్యలు

ఎంఎంసి కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి





**ఉప్పల్, మే5, ప్రజాజ్యోతి :**చెత్తను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా స్వచ్ఛ ఆటోలకు ఇవ్వాలని మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి తెలిపారు. 99 రోజుల కార్యాచరణ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజున ఉప్పల్ మెట్రో స్టేషన్,సరస్వతి నగర్, ఉప్పల్ భగాయత్, దేవేంద్ర నగర్, రామంతపూర్ పెద్ద చచెరువు ప్రాంతాల్లో అధికారులు సిబ్బందితో కలిసి పర్యటించారు. ఉప్పల్ మెట్రో స్టేషన్ సమీపంలోని లాంకో పాట్స్‌ను పరిశీలించి, వాటి నిర్వహణ, పచ్చదనం సంరక్షణ, అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ప్రజలకు ఉపయోగకరంగా ఈ గ్రీన్ స్పేస్‌లను సమర్థవంతంగా నిర్వహించాలంటూ అధికారులకు కమిషనర్ దిశానిర్దేశం చేశారు. అనంతరం యూసీడీ ఆధ్వర్యంలో కొత్తగా ఏర్పాటు చేసిన స్వయం సహాయక సంఘాలతో సమావేశమై, సమాజ భాగస్వామ్యం మహిళా సాధికారత, గ్రామస్థాయి అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యంపై ప్రోత్సహించారు. అలాగే సరస్వతి నగర్ లో స్థానికులతో మాట్లాడారు. చెత్తను కేవలం సాట్ శానిటేషన్ ఆటోలకే ఇవ్వాలని సూచించారు. స్థానికులకు వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించారు. వాణిజ్య సంస్థలను సందర్శించి, ట్రేడ్ లైసెన్స్ పరిశీలించారు. మున్సిపల్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఉప్పల్ భగాయత్ ఫేజ్ I & II, దేవేంద్రనగర్ నాలా, రామంతాపూర్ పెద్ద చెరువు ప్రాంతాల్లో దోమల లార్వా పెరిగే హాట్‌స్పాట్‌లను గుర్తించి తనిఖీలు నిర్వహించారు. దోమల పెరుగుదలను సమర్థవంతంగా నియంత్రించేందుకు వెంటనే డ్రోన్ ద్వారా ఎంఎల్ ఆయిల్ స్ప్రేయింగ్ చేపట్టాలని, యాంటీ-లార్వల్ చర్యలను మరింతగా బలోపేతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## శ్రీ విజయ గణపతి వార్షికోత్సవం లో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ మే 5, ప్రజా జ్యోతి :** బీరప్ప గడ్డ డివిజన్ రాఘవేంద్ర కాలనీ లో శ్రీ విజయ గణపతి దేవాలయం 25వ వార్షికోత్సవ కార్యక్రమం లో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు ఆత్మీయ స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు టీజీ గౌడ్ చారి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆకిటి ఆగం రెడ్డి,డివిజన్ అధ్యక్షుడు రాజేష్ ముదిరాజ్,మహేందర్ ముదిరాజ్, చైతన్య, అమర్,పల్లె రమేష్ గౌడ్,జగదీష్, జంగయ్య,శంకర్, సత్యం

## హైవేపై బైఠాయింపు... 50 మందిపై కేసులు



**చేవెళ్ల, మే 3(ప్రజా జ్యోతి):** జాతీయ రహదారి--163పై బైఠాయించి వాహన రాకపోకలకు అడ్డంకి కలిగించిన 50 మందిపై చేవెళ్ల పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ నెల 3 న మల్లారెడ్డి గూడ గేటు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో దివాకర్ రెడ్డి మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మృతుడి గ్రామస్తులు, బంధువులు కలిసి చేవెళ్ల పోలీస్ స్టేషన్ ఎదుట హైవేపై బైఠాయించారు. దీంతో కొంతసేపు రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఈ ఘటనపై స్పందించిన పోలీసులు ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించినందుకు గాను 50 మందిపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# చెరువులను నాలలను సీసీ రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ





**శేరిలింగంపల్లి, మే 05 (ప్రజాజ్యోతి):** మాదాపూర్ డివిజన్ పరిధిలోని హైటెక్ ఫుడ్ కోర్ట్ నుండి యశోద హాస్పిటల్ వరకు రూ.74.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపడుతున్న సర్వీస్ రోడ్డు విస్తరణ సీసీ రోడ్డు నిర్మాణ పనులను చెరువుల ఇన్ లెట్ లను, నాలల ను సీఎం సి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పరిశీలించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్బంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... హైటెక్ సిటీ ఫ్లై ఓవర్ నుండి యశోద హాస్పిటల్ ముందు ఫ్లై ఓవర్ వరకు నిత్యం ట్రాఫిక్ సమస్య తో వాహనదారులు,సాఫ్ట్వేర్ ఉద్యోగులు, వాహనదారులు ట్రాఫిక్ లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని,దీని దృష్టిలో పెట్టుకొని రూ.74 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపడుతున్న సర్వీస్ రోడ్డు విస్తరణ పనులు చేపట్టడం జరుగుతుంది అని నేటి తో ట్రాఫిక్ సమస్య తీరునని, వాహన దారులకు సాంత్వన చేకూరునని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఎన్నో ఏండ్ల ట్రాఫిక్ సమస్య నేటితో తిరునని, ప్రజల సౌకర్యార్థం,ప్రజావసరాల దృష్ట్యా ,మెరుగైన జీవన ప్రమాణాల కోసం,ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా సర్వీస్ రోడ్డు విస్తరణ పనులు చేపట్టడం జరుగుతుంది అని,రద్దీ ప్రాంతంలో ప్రజల సౌకర్యార్థం అన్ని హంగులతో రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని,రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని,రోడ్డు విస్తరణ పనులు నాణ్యత ప్రమాణాల తో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని పీఏసీ చైర్మన్ గాంధీ అధికారులకు తెలియచేసారు.

అదేవిధంగా రోడ్డు విస్తరణ పై అధికారులకు పలు సూచనలు,సలహాలు ఇవ్వడం జరిగినది.రోడ్డు విస్తరణ వలన ట్రాఫిక్ తగ్గి,సమయం,వాహనాల ఇంధనం ఆదా అవుతుంది అని,ప్రజలకు కొంత సాంత్వన చేకూరునని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.అదేవిధంగా మాదాపూర్ డివిజన్ అభివృద్ధి లో భాగంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని,ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని పీఏసీ చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది. రద్దీ ప్రాంతాలలో ట్రాఫిక్ తగ్గించడానికి కోట్ల రూపాయలు ఖర్చు చేసి అనేక ఫ్లై ఓవర్ లు, రోడ్లు,లింక్ రోడ్లు పూర్తి చేశారని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు,రాబోయే వర్షాకాలం లోపు నాలల పూడిక తీయాలని,నీటి నిల్వ ఉన్న ప్రాంతాలను,గుర్తించాలని,చెరువు ల ఇన్ లెట్ లను పరిశీలించడం జరిగినది.నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని,అవసరం ఉన్న చోట వరద నీటి కాల్వ నిర్మాణం పనులు చేపట్టాలని , వరద నీటి కాల్వ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని,శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన నియోజకవర్గం గా తీర్చిదిద్దుతానాని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో సీఎం సి ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఈ ఈ గోవర్ధన్, డి ఈ దుర్గ ప్రసాద్, వర్క్ ఇన్స్పెక్టర్ శర్మ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మా సంతోషి కాలనీ -లక్ష్మీ ఎన్‌క్లేవ్‌లో పాదయాత్ర

- ప్రారంభమైన యూజీడీ పనులు -- త్వరలో పూర్తి కానున్న రోడ్డు అభివృద్ధి పనులు





**అల్వాల్, మే 5(ప్రజా జ్యోతి):** అల్వాల్ పరిధిలోని మా సంతోషి కాలనీ ఫేజ్--1 మరియు సంజీవ్ రెడ్డి గార్డెన్స్ సమీపంలోని లక్ష్మీ ఎన్‌క్లేవ్ ప్రాంతాల్లో ఈ రోజు నిర్వహించిన పాదయాత్రలో మాజీ కార్పొరేటర్, డివిజన్ 190 & 191 ఇన్‌చార్జ్ రాజ్ జెతేందర్ నాథ్ పాల్గొన్నారు. ఇంజినీరింగ్ విభాగ అధికారులతో పాటు వారి సిబ్బంది కూడా ఈ పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మా సంతోషి కాలనీలో యూజీడీ (అండర్ గ్రౌండ్ డ్రైనేజ్) పనులు ఇప్పటికే ప్రారంభమైనట్లు అధికారులు తెలిపారు. అలాగే రోడ్డు అభివృద్ధి పనులు కూడా వేగంగా కొనసాగుతున్నాయని వెల్లడించారు. లక్ష్మీ ఎన్‌క్లేవ్‌లో రోడ్డు వేయడానికి సంబంధించిన ఏర్పాట్లు ప్రారంభమయ్యాయని, ఈ రెండు ప్రాంతాల్లో పనులు త్వరలోనే పూర్తవుతాయని అధికారులు తెలిపారు. పాదయాత్ర సందర్భంగా స్థానిక ప్రజలతో రాజ్ జెతేందర్ నాథ్ ముచ్చటించారు. వారి సమస్యలు, సూచనలు తెలుసుకొని సంబంధిత కాంట్రాక్టర్లకు పనులను నాణ్యతతో, అంతరాయం లేకుండా పూర్తి చేయాలని సూచనలు ఇచ్చారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి పనులు చేపట్టాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఆర్ డబ్ల్యూ ఏ) ప్రతినిధులు ప్రసాద్, రాజేందర్ యాదవ్, శ్రీ చంద్రశేఖర్, నవీన్ యాదవ్, ప్రతాప్, మొయినుద్దీన్, శ్రీనివాస్, రాజేందర్ రెడ్డి, రవి, యేసుదాస్, హీరా సింగ్, శ్రీనివాస్ రెడ్డి, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

అలాగే సీనియర్ కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, లడ్డూ రెడ్డి, శ్రీశైలం యాదవ్, రమేష్, ఆనంద్, డి. స్వామి, రామ్, కొండల్ రెడ్డి వెంకటేష్, నరసింగ్, సందీప్ రెడ్డి తదితరులు కూడా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఈ సందర్భంగా రాజ్ జెతేందర్ నాథ్ మాట్లాడుతూ, “ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతూ, కాలనీలను సౌకర్యవంతంగా మార్చడం మా లక్ష్యం. ప్రతి పని నాణ్యతతో, వేగంగా పూర్తి అయ్యేలా కృషి చేస్తున్నాం” అని తెలిపారు.

## (హెచ్ ఎండబ్ల్యుఎస్ఎస్ బి) జలమండలి ఎండి అశోక్ రెడ్డి పలు సమస్యలకు కలిసిన కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ మే 5(ప్రజా జ్యోతి ):** కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ అండ్ సివిరేజ్ బోర్డ్ ఎండి అశోక్ రెడ్డి కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలోని గాజులరామారం, కొంపల్లి, జీడిమెట్ల మరియు దుండిగల్, నిజాంపేట్, చింతల్ సర్కిల్ ఉన్నటువంటి ప్రజానీకం ఎదుర్కొంటున్న త్రాగునీరు మరియు సివిరేజ్ పనులను సంబంధించిన సుమారు 50 కోట్ల రూపాయలకు సంబంధించిన సమగ్ర వివరాలతో కూడిన వినతి పత్రాన్ని ఈరోజు అశోక్ రెడ్డి వారి కార్యాలయంలో అందజేశారు..ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ కుత్బుల్లాపూర్ జోన్ లోని ఆరు సర్కిల్లో హెచ్ ఎండబ్ల్యుఎస్ఎస్ బి ఆధ్వర్యంలో అసంపూర్తిగా ఉన్న పనులను చేయటంతో పాటు కొన్ని పనులు టెండర్ ప్రక్రియలో నిలిచిపోయాయని వాటిని వెనువెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి రేటెండర్ చేయించి పనులను పూర్తి చేయాలని, అదేవిధంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఎలాంటి మంచి నీటి ఎద్దడి లేకుండా చూడాలని మరియు లో ప్రెజర్ నీటి సమస్య లేకుండా చూడాలని అశోక్ రెడ్డి తెలియజేశారు అనంతరం జలమండలి ఎండి అశోక్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే సమగ్ర వివరాలతో ఇచ్చిన వినతి పత్రాన్ని పూర్తిగా పరిశీలించారు, వారు సంబంధిత అధికారులతో మాట్లాడి అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయటంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా ఎలాంటి నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు..

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బుచ్చిరెడ్డి మరియు గుమస్తా మధుసూదన్,అంజి ముదిరాజ్, అంజి యాదవ్ తదితరులు పాల్గొన్నారు..

## ప్రతి ఓటు అమూల్యం -- ఎస్ ఐ ఆర్ లో ఒక్క ఓటు కూడా తొలగిపోకుండా కార్యకర్తలు కాపాడాలి”



**కుత్బుల్లాపూర్ మే 5(ప్రజా జ్యోతి ):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గండిమైసమ్మలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు , బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద మరియు మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి . కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన నాయకులు మరియు కార్యకర్తలతో ఈ నెల 11 నుండి మొదలయ్యే ఎస్ఐఆర్ ప్రక్రియ గురించి, విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో ప్రతి కార్యకర్త బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ముఖ్యంగా బూత్ లెవల్ ఆఫీసర్లు (బిఎల్ఓఎస్ )తో సమన్వయం సాధించి, అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో కొనసాగేందుకు కృషి చేయాలని, ఎలాంటి పరిస్థితుల్లోనూ ఒక్కరి ఓటు కూడా తొలగిపోకుండా అందరూ అందుబాటులో ఉండి తగు చర్యలు తీసుకోవాలని స్పష్టంగా ఆదేశించారు. అలాగే, ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలు పరిశీలించడం, అవసరమైన డాక్యుమెంట్లు సేకరించడం, ప్రజలకు అవగాహన కల్పించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కార్యకర్తలకు సూచించారు. ప్రతి బూత్ స్థాయిలో క్రమబద్ధమైన పర్యవేక్షణ ద్వారా పార్టీకి అనుకూలమైన వాతావరణం నెలకొల్పాలని పిలుపునిచ్చారు. ప్రతీ ఒక్క ఓటు పార్టీకి చాలా ముఖ్యం అని తెలియజేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గం కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, పార్టీ సీనియర్ నాయకులు, వివిధ డివిజన్ అధ్యక్షులు, పలువురు ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు మరియు బి ఆర్ ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవితను కలిసిన ఫార్మా రైతులు

**కవితకు వినతి అందజేసిన ఫార్మా బాధిత రైతులు**

**అఖిలపక్ష సమావేశానికి హాజరవ్వాలని కోరిన రైతులు**

**యాచారం, మే 05 (ప్రజ జ్యోతి):** ఫార్మాసిటీ, ఫ్యూచర్ సిటీ నాలుగు గ్రామాల భూ బాధిత రైతులు మంగళవారం తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవితను కలిసి వినతి అందజేశారు. అనంతరం ఫార్మాసిటీ, ఫ్యూచర్ సిటీ పేరుతో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల్ని కవిత దృష్టికి తీసుకెళ్లారు. ఈ ప్రాంతంలో ఫార్మాసిటీ ఏర్పాటు చేయొద్దని నాటి నుంచి రైతులు, ప్రజలంతా వ్యతిరేకిస్తున్నారని అయినా రైతుల బాధలు గత ప్రభుత్వానికి పట్టలేదని విన్నవించారు. కాంగ్రెస్ ప్రభుత్వం



ఏర్పడితే రైతులకు అండగా ఉంటామని కాంగ్రెస్ నేతలు ఎందరో హామీ ఇచ్చి ప్రభుత్వం ఏర్పడ్డాక ఇచ్చిన హామీని నెరవేర్చకపోగా పైపెచ్చు రైతుల నుండి బలవంత భూసేకరణ చేస్తుందని మొరపెట్టుకున్నారు. రైతుల సమస్యల నేపథ్యంలో ఈ నెల 7 న బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో జరగనున్న అఖిలపక్ష సమావేశానికి హాజరు అవ్వాలని రైతులంతా కోరారు. రైతుల సమస్యలు విన్న కవిత సానుకూలంగా స్పందించారు. అఖిలపక్ష సమావేశానికి తప్పకుండా రానున్నట్లు కవిత రైతులకు హామీ ఇచ్చారు. ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ సమన్వయకర్త కవల సరస్వతి, పలువురు రైతులు కవితలు కలిసిన వారిలో ఉన్నారు.

# పట్టు పురుగుల పెంపకం సాగును వీక్షించిన విద్యార్థులు

**తలకొండపల్లి మే05 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని కొరింతకుంట గ్రామంలో పట్టుపురుగుల పెంపకం,వాటి సాగుపై నాగర్కర్నూల్ జిల్లా పి.జే.టి.ఎస్.ఏ.యు అగ్రికల్చర్ కాలేజ్ పాలెం వ్యవసాయ కళాశాల మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు మంగళవారం నేరుగా తలకొండపల్లి మండల పరిధిలోని కొరింతకుంటలోని సెరికల్చర్ రిసోర్స్ సెంటర్ని విద్యార్థులు సందర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది బాల బాలికలు,తమ అధ్యాపకులు డా.వి.అనిత కీటక శాస్త్ర విభాగం ఆచార్యులు,సంతోషి లావణ్య మరియు మోతిలాల్ నాయక్ టీచింగ్ అసోయిఎట్స్ తో కలిసి శక్రు చౌహాన్ గారి ఆధ్వర్యంలో నడుస్తున్న రిసోర్స్ సెంటర్ ని సందర్శించారు.శక్రు నాయక్ తమ అనుభవాలను గ్రామంలో సాగు చేస్తున్న మల్బరీ తోట పట్టుపురుగుల పెంపకం వాటి దశలు పాటించాల్సిన పద్ధతుల ఆదాయ వ్యయాల సబ్సిడీలు గురించి విశిష్టంగా వివరించారు.ముఖ్యంగా యువకులకు ఈ పట్టుపురుగుల పెంపకం స్వయం ఉపాధి కల్పిస్తుందని స్పష్టం చేసారు.ఆసక్తిగల యువతకి పట్టుపురుగుల పెంపకంపై శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హెమ్లాల్ డాక్టర్ వారి పొలంలో పట్టుపురుగుల పెంపకం మల్బరీ తోట గురించి విద్యార్థులకు చూపించి వారి అనుభవాలను వారికి వివరించారు.విద్యార్థులు శక్రు నాయక్ తెలియజేసిన ముఖ్యమైన విషయాల పట్ల వారిని సన్మానం చేయడం జరిగింది.



# ప్రాణాలకు తెగించి రౌడీ షీటర్ను అడ్డుకున్న ఆటో డ్రైవర్

**ఆటోతో ఢీకొట్టి నిలువరించిన తీరు..**

**సీసీటీవీలో వెలుగుచూసిన సాహసం**

**సన్మానించిన నగర సీపీ సజ్జనర్..**

**నగదు పురస్కారం, ప్రశంసా పత్రం అందజేత**

నేరం జరుగుతుంటే చూస్తూ ఉండిపోవడం కాదు.. ఆ నేరగాడిని పట్టుకోవడమే అసలైన పౌర ధర్మమని నిరూపించారు ఒక సామాన్య ఆటో డ్రైవర్. ఒక మహిళా బాధితురాలి మెడలోని బంగారు గొలుసును రౌడీ షీటర్ లాక్కెళ్లేందుకు ప్రయత్నిస్తే.. ప్రాణాలకు తెగించి, తన ఆటోనే ఆయుధంగా మలచుకొని సాహసోపేతంగా మహమ్మద్ జాహెర్ రౌడీ షీటర్ ను అడ్డుకున్నారు. కత్రతో దాడి చేస్తోన్న బెదరకుండా ప్రతిఘటించారు. ఈ అసామాన్య ధైర్యాన్ని ప్రదర్శించిన ఆటో డ్రైవర్ జాహెర్ను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ గారు మంగళవారం బంజారాహిల్స్ లోని టీజీఐసీసీసీలోని తన ఛాంబర్ లో ప్రత్యేకంగా సన్మానించారు. ఆయనకు ప్రశంసా పత్రంతో పాటు నగదు పురస్కారాన్ని అందజేశారు. మార్చి 4వ తేదీ తెల్లవారుజామున బేగం బజార్ జీన్సీ చౌరాహా ప్రాంతంలో శ్రీమతి మంజు ఓమ్లతా తన కోడలితో కలిసి మార్నింగ్ వాక్కు వెళ్లారు. హిందీ మర్వాడీ విద్యాలయ స్కూల్ వద్దకు చేరుకోగానే, డబీర్పురకు చెందిన రౌడీ షీటర్ మహ్మద్ సోహేల్ ఆమె మెడలోని బంగారు గొలుసును లాక్కెళ్లేందుకు ప్రయత్నించాడు. ఆ క్రమంలో నిందితుడి స్కూటీ అదుపుతప్పి కిందపడిపోయింది. బాధితురాలు గట్టిగా కేకలు వేయడంతో, అదే సమయంలో అటుగా వెళ్తున్న ఆటో డ్రైవర్ మహమ్మద్ జాహెర్ ఈ దృశ్యాన్ని సైడ్ వ్యూ మిర్రర్ ద్వారా




గమనించారు.సంఘటన స్థలాన్ని దాటి సుమారు 100 మీటర్ల దూరం ముందుకు వెళ్లినప్పటికీ, జాహెర్ వెంటనే స్పందించి తన ఆటోను వేగంగా వెనక్కి తిప్పారు. పారిపోవడానికి ప్రయత్నిస్తున్న రౌడీ షీటర్ బైక్ను తన ఆటోతో ఢీకొట్టి అతడిని కిందపడేశారు. ఆ సమయంలో నిందితుడు కత్రతో దాడి చేసినా భయపడకుండా ప్రతిఘటించి అడ్డుకున్నారు. ఆ సమయంలో పారిపోతుండగా వెంటనే గస్తీ తిరుగుతున్న పోలీసులు రౌడీ షీటర్ ను అదుపులోకి తీసుకున్నారు. ఈ పని ముగించుకున్న జాహెర్, ఎలాంటి ప్రతిఫలాన్ని ఆశించకుండా అక్కడి నుండి వెళ్ళిపోయారు. ఆటో డ్రైవర్ సాహసం గురించి గోషామహల్ పోలీసులకు బాధితురాలు తెలియజేశారు.కాగా, ఈ వీరోచిత దృశ్యాలన్నీ అక్కడి సీసీటీవీ కెమెరాల్లో రికార్డ్ అయ్యాయి. రౌడీ షీటర్ ను పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించి, నిస్వార్థంగా వెళ్లిపోయిన ఆ అజ్ఞాత వీరుడి కోసం గోషామహల్ పోలీసులు గాలింపు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజీలో ఆటో నంబర్ను సేకరించి, సాంకేతిక పరిజ్ఞానంతో జాహెర్ను గుర్తించారు. ఈ సందర్భంగా సీపీ శ్రీ వీసీ సజ్జనర్ గారు మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్ మహమ్మద్ జాహెర్ చూపిన సాహసం సమాజానికి ఆదర్శమన్నారు. "చూస్తుండగానే నేరాలు జరుగుతున్నా పట్టించుకోని ఈ రోజుల్లో, ప్రాణాలకు తెగించి రౌడీ షీటర్ ను అడ్డుకున్న జాహెర్ సమాజానికి నిజమైన రోల్ మోడల్. ఆయనలో ఒక అద్భుతమైన ప్రజా పోలీస్ ఉన్నారు. ఎలాంటి ప్రతిఫలం కూడా ఆశించలేదు. ఇలాంటి బాధ్యతాయుతమైన పౌరులు ఉన్నప్పుడే నేరస్తులకు భయం పుడుతుంది" అని ప్రశంసించారు.

# అక్రమ పశువుల రవాణా గ్యాంగ్ అరెస్ట్

## "రూ.20 లక్షల విలువైన 89 గోవులు స్వాధీనం

**హసన్ పర్తి :** అక్రమంగా పశువులను రవాణా చేస్తూ భారీగా డబ్బులు సంపాదిస్తున్న గ్యాంగ్ను కాకతీయ యూనివర్సిటీ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ ఘటనలో రూ.20 లక్షల విలువ గల 89 గోవులను స్వాధీనం చేసుకొని, వాటిని సంరక్షణ కోసం ధర్మసాగర్ గోశాలకు తరలించారు. కేసుతో సంబంధం ఉన్న నలుగురు నిందితులను అరెస్ట్ చేయగా, ఒకరు పరారీలో ఉన్నారు.పోలీసుల వివరాల ప్రకారం, నిందితులు గత కొంతకాలంగా పశువులను అక్రమంగా రవాణా చేస్తూ వ్యాపారం సాగిస్తున్నారు. రాబోయే బక్రీద్ పండుగను దృష్టిలో పెట్టుకునిభారీగా పశువులను చింతూరు ప్రాంతం నుండి కొనుగోలు చేసి జహీరాబాద్ మార్కెట్లో అమ్మేందుకు ప్రణాళిక రూపొందించారు. ఈ క్రమంలో మే 2న చింతూరు పశువుల సంతలో సుమారు రూ.11 లక్షల విలువైన 2 ఆవులు, 87 ఎద్దులను కొనుగోలు చేసి, కంటైనర్లో ఎక్కించారు.పోలీసులకు చిక్కకుండా బయలుదేరారు.అనుమానంతో కొందరు వ్యక్తులు కంటైనర్ ను వెంబడించారు. వారిని తప్పించుకునే క్రమంలో నిందితులు వారిని గాయపరిచి వారి యొక్క వాహనాన్ని దోపిడి చేసి పశువులతో పాటు అక్కడి నుండి పరారయ్యారు.ఈ ఘటనపై బాధితుడు బానవత్ నాగ ఇచ్చిన




ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, వేగవంతంగా దర్యాప్తు చేపట్టారు. కేవలం కొన్ని గంటల్లోనే గిర్నిబావి ప్రాంతంలో నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 89 గోవులు, ఇన్నోవా కారు, బ్రెజ్జా కారు,పశువుల రవాణా కోసం ఉపయోగించిన కంటైనర్ లారీని స్వాధీనం చేసుకున్నారు.అరెస్ట్ అయిన నిందితులు హైదరాబాద్, సంగారెడ్డి ప్రాంతాలకు చెందినవారని పోలీసులు తెలిపారు. మరో నిందితుడు పరారీలో ఉండగా, అతని కోసం గాలింపు కొనసాగుతోంది.ఈ కేసును వేగంగా ఛేదించిన హనుమకొండ ఏసిపి నరసింహారావు,కె యు సిఐ రవికుమార్, యస్ ఐ లు, సిబ్బందిని సెంట్రల్ జోన్ డి సి పి దార కవిత ప్రత్యేకంగా అభినందించారు.

# శంషాబాద్ లో అక్రమ మైనింగ్పై హైడ్రాధికారులు ఉక్కు పాదం

**రాజేంద్రనగర్, మే 05 (ప్రజా జ్యోతి)**

శంషాబాద్ కొత్వాల్ గూడా తో పాటు వట్టినాగులపల్లి అక్రమంగా నిర్వహిస్తున్న క్రషర్ ప్లాంట్లు, రెడీమిక్స్ ప్లాంట్లపై హైడ్రా అధికారులు కొరడా జులిపించారు. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం వట్టి నాగులపల్లిలో, శంషాబాద్ శంషాబాద్ మండలం కొత్వాల్ గూడ గ్రామంలోని సీలింగ్ భూమి సర్వేనెంబర్ 62, 63 లో గత మూడేళ్లుగా ఎలాంటి అనుమతి లేకుండా ఓ ప్రైవేట్ సంస్థ అధికారుల అండదండలతో యదేచ్ఛగా క్రషర్ మిషన్ ప్లాంటు నిర్వహిస్తుంది. ఈ ప్లాంట్ పై గతంలో అనేకమార్లు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, మైనింగ్ అధికారులతో పాటు రెవెన్యూ అధికారులకు కూడా అనేక ఫిర్యాదులు అందాయి, అయినా నిర్మాకులు ఏమాత్రం లెక్కచేయకుండా ఈ యదేచ్ఛగా క్రషర్ ప్లాంట్ నిర్వహిస్తున్నారని వీరిపై చర్యలు తీసుకోవాలని పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, మైనింగ్,రెవెన్యూ అధికారులు హైడ్రాకు తెలపడంతో మంగళవారం ఉదయం భారీ పోలీస్ బందోబస్తు జెసిబి లు హిటాచ్చిల సహాయంతో క్రషర్ ప్లాంటును కూల్చి వేశారు. కొత్వాల్ గూడ ప్రాంతంలోనే ఎలాంటి అనుమతులు లేకుండా 20 రెడీమిక్స్ ప్లాంట్లు నడుపుతున్నారని గతంలోనే హైడ్రాకు ఫిర్యాదు రావడంతో కూల్చివేతలు ముగిసిన వెంటనే పక్కనే ఉన్న రెడీమిక్స్ ప్లాంట్లపై కూడా అధికారులు కొరడా జులిపించి మూడు ఆర్ఎంసి ప్లాంట్లను నేలమట్టం చేశారు. దీంతో రెడీమిక్స్ ప్లాంట్ల నిర్వాహకులు కూల్చివేతలను అడ్డుకుంటూ హైడ్రా అధికారులతో వాగ్వివాదానికి దిగడంతో కాసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. నిర్వాహకులను అదుపులోకి తీసుకున్నారు. రెడీమిక్స్ ప్లాంట్ల నిర్వాహకులు తమకు ఒక రోజు సమయం ఇస్తే తామే రెడీమిక్స్ ప్లాంట్లను తొలగించుకుంటామని ప్లాంట్లను విప్పుకుంటామని తెలపడంతో హైడ్రాధికారులు అంగీకరించి ఒకరోజు సమయం ఇచ్చి అక్కడి నుంచి వెళ్లిపోయారు. వట్టినాగులపల్లి,కొత్వాల్ గూడలో మొత్తం 3 క్రషర్ ప్లాంట్లు,6 రెడీమిక్స్ ప్లాంట్లను హైడ్రాధికారులు కూల్చివేశారు.

**బినామీ పేర్లతో**

ఈ ప్లాంట్లు ఎవరివి అంటే సరైన చిరునామా లేకుండా సాగిపోతున్నాయి. ఎన్నిఎకరాలు లీజుకు తీసుకున్న వివరాలు లేవు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని కొత్వాల్గూడలో దాదాపు 16 ఎకరాల మేర విస్తరించి అందులో 7 ఎకరాల వరకూ కొండల్ని పిండి చేసినట్టు ఆనవాళ్లు కనిపించాయి. తిరుమల మెటల్ ఇండస్ట్రీకి చెందిన క్రషింగ్ యూనిట్ ఇక్కడ నడుస్తోంది. దీనిని మొత్తం తొలగించడమైంది. ఇక్కడే మరో రెండు ఆర్ ఎంసీ ప్లాంట్లను కూడా హైడ్రా మంగళవారం తొలగించింది. బడాసంస్థల అండదండలతో.. బినామీ పేర్లతో నడుస్తున్నట్టు పీసీబీ, రెవెన్యూ, మైనింగ్ శాఖల అధికారులు చెబుతున్నారు. ఔటర్ రింగు రోడ్డుకు ఆనుకుని ఈ యూనిట్లు ఉన్నాయి. ప్రకృతి విధ్వంసం ఆపిన హైడ్రాను అభినందలు తెలిపారు.

# ఏసీబీకీ పట్టుబడ్డ వెల్జాల్ గ్రామపంచాయతీ కార్యదర్శి





**తలకొండపల్లి, మే05 (ప్రజాజ్యోతి);**

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎం.శరత్ కుమార్పై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) డీఎస్పీ ఏ.పీ ఆనంద్ కుమార్ నలుగురు ఎస్ఐలతో పాటు 10మంది సిబ్బందితో కలిసి మంగళవారం దాడులు నిర్వహించారు.పంచాయతీ కార్యదర్శి లంచం తీసుకుంటున్నట్లు ఫిర్యాదు రావడంతో ఏసీబీ బృందం రెడ్ హ్యాండెడ్ పట్టుకున్నారు.డీఎస్పీ ఏ.పీ ఆనంద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామ పంచాయతీలో గత మూడు సంవత్సరాలుగా కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ఎం.శరత్ కుమార్ గ్రామంలో ఓ వ్యక్తి ఇంటి 180చదరపు గజాల స్థలానికి సంబంధించి గ్రామ పంచాయతీ రికార్డులో పేరు మార్పిడి కోసం గత నెల రోజుల నుంచి పంచాయతీ కార్యదర్శి ఇబ్బంది పెడుతూ రూ.30వేలు డిమాండ్ చేశారు.కార్యదర్శి డిమాండ్ మేరకు బాధితుడు మంగళవారం రూ.20వేల రూపాయలు సెక్రటరీకి ఇస్తుండగా ఏసీబీకీ పట్టుబడ్డట్లు తెలిపారు.ఈ దాడుల్లో నలుగురు ఎస్ఐలతో పాటు 10మంది సిబ్బంది ఉన్నట్లు పేర్కొన్నారు.వెల్జాల్ పంచాయతీ కార్యదర్శి ఎం.శరత్ కుమార్పై కేసు నమోదు చేసారు.ఏదైనా ప్రభుత్వ శాఖలోని ఉద్యోగులు లంచం డిమాండ్ చేసినట్లయితే అవినీతి నిరోధక శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 1064తో పాటు 9440446106 వాట్సాప్ నెంబర్ కు సంప్రదించాల్సిందిగా అవినీతి అవినీతి నిరోధక శాఖ అధికారులు కోరారు.తమ దృష్టికి వచ్చిన ఫిర్యాదు దారుని (బాధితుల) పేర్లు గోప్యంగా ఉంచుతామని వారు వెల్లడించారు.

# తుల్జాపూర్ నుంచి వస్తూ ప్రమాదం... ఇద్దరు మృతి





**చేవెళ్ల, మే 5(ప్రజా జ్యోతి):** తుల్జాపూర్ దేవాలయ దర్శనం ముగించుకుని తిరుగు ప్రయాణంలో వెళ్తున్న కారు జహీరాబాద్ సమీపంలో ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో ఇద్దరు మృతిచెందగా, మరికొందరు గాయపడ్డారు. కారులో ఆరుగురు ప్రయాణిస్తున్నట్లు సమాచారం.ప్రమాదంలో చేవెళ్ల గాలా రెస్టారెంట్ నిర్వాహకుడు, కేసారం గ్రామానికి చెందిన మహేష్ గౌడ్, కార్తీక్ అల్లుడు మృతిచెందారు. కార్తీక్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. మరో ముగ్గురికి తీవ్ర గాయాలు కావడంతో వారిని నగరంలోని కాంటినెంటల్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదం ఆగి ఉన్న టాటా ఏసీ వాహనాన్ని కారు వెనుక నుండి వేగంగా ఢీకొట్టడంతో ప్రమాదం సంభవించిందని సమాచారం.



# రాత్రి పూట వద్దు

వేసవి కాలం వచ్చిందంటే చాలు.. దాహార్తిని తీర్చుకోవడానికి పుచ్చకాయలను తింటుంటాం. పుచ్చకాయ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. కానీ, అది ఏ సమయంలో తింటున్నామనేదే ముఖ్యం. ముఖ్యంగా రాత్రి 7 గంటల తర్వాత ఏ రకమైన పండ్లు తీసుకోకపోవడమే మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. పుచ్చకాయలో 94 శాతం నీరు, లైకోపీన్, పొటాషియం వంటి అద్భుతమైన పోషకాలు ఉంటాయి. అయితే, ఇది కొద్దిగా ఆమ్ల గుణాన్ని కలిగి ఉంటుంది. రాత్రి వేళ మన శరీరం విశ్రాంతి స్థితిలో ఉన్నప్పుడు ఇది జీర్ణక్రియను మందగింపజేస్తుంది. మన జీర్ణవ్యవస్థ అత్యంత చురుగ్గా ఉన్న సమయంలో (మధ్యాహ్నం 12 నుంచి 1 గంటల మధ్య) పుచ్చకాయ తినడం ఉత్తమం. ఆయుర్వేదం ప్రకారం కూడా రాత్రి పూట పుచ్చకాయ తినడం మంచిది కాదు. రాత్రి పూట మెటబాలిజం తకువగా ఉంటుంది. ఈ సమయంలో అధిక చకెర, నీరు ఉండే పుచ్చకాయ తింటే పొట్ట భారంగా అనిపించడం, గ్యాస్ పట్టేయడం లాంటి సమస్యలు వస్తాయి. పుచ్చకాయలో నీటి శాతం ఎకువ. రాత్రి పడుకునే ముందు దీన్ని తింటే పదే పదే మూత్ర విసర్జనకు వెళ్లాల్సి వస్తుంది. దీనివల్ల నిద్రకు భంగం కలుగుతుంది. ముఖ్యంగా హైదరాబాద్ వంటి నగరాల్లో రాత్రి పూట బిర్యానీ వంటి భారీ భోజనం చేయడం ఒక సంస్కృతిగా మారింది. ఇలాంటి భారీ భోజనం తర్వాత పండ్లు తినడం మంచిది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఐబీఎస్ లేదా గ్యాస్ట్రిక్ సమస్యలు ఉన్నవారు రాత్రి పూట పుచ్చకాయకు దూరంగా ఉండాలి. చక్కరవ్యాధితో బాధపడేవారు, బరువు తగ్గాలనుకునే వారు సైతం దూరంగా ఉండటమే మేలు.

## పనీర్ శరీరానికి మేలే చేస్తుంది.. కానీ ఈ పొరపాట్లను చేయవద్దు..



శాకాహారంలో ప్రోటీన్ కోసం ఎక్కువ మంది ముందుగా గుర్తుకు తెచ్చుకునే ఆహారం పనీర్. కూరలు, స్నాక్స్, సలాడ్స్‌లో విరివిగా ఉపయోగించే ఇది పోషకాలతో నిండినదే. కానీ చాలా మందికి తెలియని విషయం ఏమిటంటే పనీర్‌ను ఎలా వండుతాం, ఎలా నిల్వ చేస్తాం, ఎంత మోతాదులో తీసుకుంటాం అన్నదానిపై దాని ప్రోటీన్ లాభం ఆధారపడి ఉంటుంది. కొన్ని చిన్న పొరపాట్లు దీని పోషక విలువలను తగ్గిస్తాయి. అధిక మంటపై పనీర్‌ను ఎక్కువసేపు వండడం ఒక సాధారణ తప్పు. అధిక ఉష్ణోగ్రత వల్ల పాలలోని ప్రోటీన్ల నిర్మాణం మారుతుంది. దీని వల్ల ప్రోటీన్ పూర్తిగా నశించకపోయినా, శరీరం దాన్ని సులభంగా గ్రహించే విధానాన్ని ప్రభావితం చేస్తుంది. అందుకే పనీర్‌ను తక్కువ మంటపై సున్నితంగా వండడం మంచిది. ఇక డీప్ ఫ్రై చేయడం కూడా మరో పెద్ద పొరపాటు. నూనెలో వేయించిన పనీర్ రుచిగా ఉన్నప్పటికీ, అది ఎక్కువ కొవ్వు, క్యాలరీలను చేరుస్తుంది. ఫలితంగా ప్రోటీన్-టు-కాలరీ నిష్పత్తి తగ్గుతుంది. అంటే ప్రోటీన్ లభించినా, అవసరానికి మించిన కొవ్వు శరీరంలో చేరుతుంది. అందుకే గ్రిల్ చేయడం, ఎయిర్ ఫ్రై చేయడం లేదా తక్కువ నూనెలో వేయించడం ఉత్తమ ఎంపికలు. మరొక ముఖ్యమైన విషయం పనీర్ నాణ్యత. మార్కెట్‌లో లభించే ప్యాకేజ్డ్ లేదా ప్రాసెస్ చేసిన పనీర్‌లో కొన్ని సందర్భాల్లో యాడిటివ్స్ ఉంటాయి, లేదా పాల ఘన పదార్థాలు తక్కువగా ఉంటాయి. అందువల్ల తాజాగా ఇంట్లో తయారుచేసిన పనీర్ లేదా నాణ్యమైన ఉత్పత్తులను ఎంపిక చేయడం మంచిది. పనీర్‌ను కేవలం మైదా లేదా రిఫైన్డ్ కార్బోహైడ్రేట్స్‌తో కలిపి తినడం కూడా ఒక పొరపాటు. ఇలాంటి ఆహారం త్వరగా ఆకలి పెరగడానికి కారణమవుతుంది. ఫలితంగా ప్రోటీన్ ఉపయోగం తగ్గుతుంది. పనీర్‌ను ఫైబర్ ఉన్న కూరగాయలు, గింజలు, సంపూర్ణ ధాన్యాలతో కలిపి తింటే శరీరానికి మరింత ప్రయోజనం ఉంటుంది. ఇక పనీర్ నిల్వ విధానం కూడా చాలా ముఖ్యం. సరైన విధంగా నిల్వ చేయకపోతే అది త్వరగా పాడైపోవడం మాత్రమే కాదు, పోషక విలువ కూడా తగ్గుతుంది. ఫ్రిజ్‌లో నీటిలో ఉంచి రెండు రోజుల్లోపు ఉపయోగించడం మంచిది. బయట ఎక్కువసేపు ఉంచడం లేదా ఉష్ణోగ్రత మార్పులకు గురిచేయడం మంచిది కాదు. అంతేకాకుండా పనీర్ మోతాదు విషయంలో కూడా జాగ్రత్త అవసరం. సాధారణంగా 100-150 గ్రాముల పనీర్ తీసుకోవడం సరిపోతుంది. ఇందులో సుమారు 18-20 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది, ఇది శరీరానికి అవసరమైన ప్రోటీన్ వినియోగాన్ని తీరుస్తుంది. ఒకేసారి ఎక్కువగా తీసుకోవడం కంటే రోజంతా విభజించి తీసుకోవడం ఉత్తమం. పనీర్ ఒక మంచి ప్రోటీన్ వనరు అయినప్పటికీ, దాన్ని ఎలా వాడుతున్నామన్నదే ముఖ్యమైనది. చిన్నచిన్న అలవాట్లను సరిచేసుకుంటే పనీర్ ద్వారా పూర్తి పోషక లాభాలను పొందవచ్చు. ఆరోగ్యకరమైన వంట విధానాలు, సరైన మోతాదు, మంచి నిల్వ పద్ధతులను పాటిస్తే పనీర్ నిజంగా డైట్‌లో ఉత్తమ ఆహారంగా మారుతుందని పోషకాహార నిపుణులు తెలియజేస్తున్నారు.

## వ్యాయామం చేశాక కండరాల నొప్పులు వస్తున్నాయా.. అయితే ఇలా చేయండి..



వర్కౌట్ చేసిన తర్వాత చాలా మందికి కండరాల నొప్పులు వస్తూ ఉంటాయి. మంచి వ్యాయామం చేసిన ఆనందం ఉన్నప్పటికీ, మరుసటి రోజు కూర్చోవడం, నిలబడడం కూడా కష్టంగా అనిపించే స్థితి వస్తుంది. దీనినే వైద్యపరంగా డిలేయ్డ్ ఆన్‌సెట్ మజిల్ సోరెనెస్ (ఙూమీా) అని అంటారు. అయితే ఇది శరీరం బలహీనమవుతోందనే సంకేతం కాదని అసలు విషయం ఏమిటంటే కండరాలు పునర్నిర్మాణం అవుతూ మరింత బలంగా మారుతున్న ప్రక్రియలో భాగమని నిపుణులు తెలియజేస్తున్నారు. అయితే ఈ నొప్పిని తగ్గించుకోవడానికి సరైన ఆహారం కీలక పాత్ర పోషిస్తుందని వారు చెబుతున్నారు. వ్యాయామం చేసే సమయంలో కండరాల ఫైబర్లలో చిన్నచిన్న చీలికలు ఏర్పడతాయి. ఆ తర్వాత శరీరం వాటిని సరిచేసి కొత్త కండర కణజాలాన్ని నిర్మిస్తుంది. ఈ ప్రక్రియలో కొంత ఇన్‌ఫ్లమేషన్ (వాపు) ఏర్పడి నొప్పిని కలిగిస్తుంది. ఈ దశలో సరైన పోషకాలు అందితే నొప్పి తగ్గడమే కాకుండా త్వరగా కోలుకునే అవకాశం ఉంటుంది.

కండరాల పునరుద్ధరణకు ప్రోటీన్ అత్యంత అవసరం. ఇది కండరాలను తిరిగి నిర్మించడంలో సహాయపడుతుంది. అలాగే కార్బొహైడ్రేట్లు శరీరానికి శక్తిని తిరిగి అందిస్తాయి. ఇన్‌ఫ్లమేషన్ (వాపు)ను తగ్గించడానికి యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కలిగిన ఆహారాలు ఉపయోగపడతాయి. ద్రవాలు, ఖనిజాలు కండరాలు పట్టేయడాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. రోజువారీ జీవితంలో సులభంగా లభించే కొన్ని ఆహార పదార్థాలు కండరాల నొప్పిని తగ్గించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి. స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు, రాస్ప్‌బెర్రీలు వంటి బెర్రీలు యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉండి ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. టార్ట్ చెర్రీ జ్యూస్ కండరాల నొప్పిని తగ్గించి శక్తి పునరుద్ధరణకు సహాయపడుతుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. అలాగే సాల్మన్, మాకరెల్ వంటి ఫ్యాటి చేపలలో ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉండి కండరాల నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి. పాలకూర, కేల్, మెంతికూర వంటి ఆకుకూరలు మెగ్నీషియం, యాంటీఆక్సిడెంట్లను అందించి కండరాల విశ్రాంతికి దోహదపడతాయి. వ్యాయామం తర్వాత శరీరంలో శక్తి నిల్వలు తగ్గిపోతాయి. ఈ సమయంలో చిలగడదుంపలు, క్యారెట్లు వంటి ఆహారాలు శక్తిని తిరిగి అందించడమే కాకుండా కండరాల మరమ్మత్తుకు అవసరమైన విటమిన్లను అందిస్తాయి. చియా సీడ్స్, ఫ్లాక్స్ సీడ్స్‌లో ఒమెగా-3లు, ఫైబర్, ప్లాంట్ ప్రోటీన్ సమృద్ధిగా ఉండి ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. గ్రీన్ టీ కూడా కండరాల నొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది. ఇందులో ఉన్న యాంటీ ఆక్సిడెంట్లు కండరాలు దెబ్బతినడాన్ని తగ్గించి శరీరానికి ఉపశమనం కలిగిస్తాయి. అయితే ఈ ఆహారాలు మాత్రమే కాకుండా సరైన మోతాదులో ప్రోటీన్, కార్బొహైడ్రేట్ల సమతుల్యం కూడా ఎంతో ముఖ్యమైనది. కండరాల నొప్పిని పూర్తిగా నివారించడం సాధ్యం కాకపోయినా, సరైన ఆహారం ద్వారా దాన్ని తగ్గించుకోవచ్చు. ఇది శరీరం అభివృద్ధి చెందుతున్న సంకేతం కాబట్టి భయపడాల్సిన అవసరం లేదు. కాబట్టి వ్యాయామం చేసిన తర్వాత విశ్రాంతితోపాటు సరైన పోషకాహారం తీసుకుంటే త్వరగా కోలుకుని మరింత ఉత్సాహంతో మళ్లీ వ్యాయామం చేయగలుగుతారని నిపుణులు తెలియజేస్తున్నారు.

## మన దేహం మధుమేహానికి చిక్కొద్దంటే!




షుగర్ వ్యాధి.. దాని పేరులోనే తీపిదనం ఉంది. కానీ ఇది తియ్యటి విషంలా మనిషి ప్రాణాలను తోడేస్తుంది. ఎందుకంటే ఈ వ్యాధి ప్రారంభం నుంచి తీవ్రమయ్యే వరకు శరీరంలో ఎలాంటి ఇబ్బందులు అనిపించవు. ఫలితంగా వ్యాధిని గుర్తించే వీలు ఉండదు. ప్రత్యేక సందర్భాల్లో మాత్రమే రోగం బయటపడుతుంది. అంటే రోగికి ఏదైనా తీవ్రమైన అనారోగ్య సమస్య వచ్చినప్పుడు గానీ, లేదా శస్త్రచికిత్సలు చేసే సమయంలో గానీ షుగర్ ఉన్నట్లుగా తెలిసొస్తుంది. అంటే వ్యాధి బయటపడే సమయానికి జరగరాని నష్టం జరిగిపోతుందన్నమాట. అందుకే దీనిని వైద్య పరిభాషలో స్వీట్ పాయిజన్‌గా పరిగణిస్తారు. అసలు మధుమేహం అంటే ఏంటి? అది ఎందుకు వస్తుంది? మధుమేహం వల్ల కలిగే అనర్థాలు, అది రాకుండా ఉండాలంటే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేయించాల్సిన చికిత్స తదితర అంశాలపై నేటి ఊపిరిలో తెలుసుకుందాం. ప్రస్తుతం షుగర్ వ్యాధి చాలామందిలో సర్వసాధారణమైపోయింది. వ్యాధి ఉన్నట్లు తెలియకపోవడం వల్ల ఎందరో రోగులు మొదటి మూడు దశలు దాటి డేంజర్ జోన్‌లోకి వచ్చేస్తున్నారు. ఈ రుగ్మతను ప్రారంభ దశలో గుర్తించగలిగితే.. దానిని నియంత్రించవచ్చు. అంతేకాకుండా వ్యాధి వచ్చే అవకాశాలను ముందుగానే అంచనావేసి, వ్యాధి రాకుండా అరికట్టవచ్చు. కానీ, 80 శాతం మంది రోగులు మూడు దశల తర్వాతే వ్యాధి ఉన్నట్లు తెలుసుకొని ఆందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా మధుమేహానికి మనదేశం ప్రపంచ రాజధానిగా మారింది. అవగాహన లేమి, పాశ్చాత్య ఆహారపు అలవాట్లు, మారుతున్న జీవన శైలి తదితర కారణాలతో రోజురోజుకూ డయాబెటిస్ బాధితుల సంఖ్య పెరిగిపోతున్నది.

### రక్తంలో చక్కెర స్థాయులు పెరగడం

మధుమేహం అనేది మన శరీరంలో మూడు రకాల పదార్థాలు పెరగడం వల్ల వస్తుంది. అవి గ్లూకోజ్, ఫ్రక్టోజ్, సుక్రోజ్. వీటినే సాధారణ చక్కెరలుగా పిలుస్తారు. ఈ పదార్థాలు మనం తినే ఆహారంలో ఉండి తీపిదనాన్ని అందిస్తాయి. సాధారణంగా శరీరం పలు రకాల సంక్లిష్ట పిండి పదార్థాలను గ్లూకోజ్‌గా మారుస్తుంది. అయితే రక్తంలో ఉండే గ్లూకోజ్ స్థాయి పెరగడంతో 'ప్యాంక్రియాటిక్ బీటా' కణాలు ఇన్సులిన్‌ను విడుదల చేస్తాయి. విడుదలైన ఇన్సులిన్ సమక్షంలో బీటా కణాలు శక్తిని ఉత్పన్నం చేయడానికి గ్లూకోజ్‌ను వినియోగించుకుంటాయి. ఇక ఫ్రక్టోజ్ విషయానికి వస్తే ఇది పండ్లలో, తీపి పానీయాలు, చల్లని పానీయాలలో లభిస్తుంది. ఫ్రక్టోజ్ వల్ల ఊబకాయం, కాలేయంలో కొవ్వు, ఇన్సులిన్ నిల్వలు పెరుగుతాయి. సుక్రోజ్ మనం వినియోగించే సాధారణ చక్కెర. ఇది చెరుకు నుంచి తయారవుతుంది. ఇందులో గ్లూకోజ్, ఫ్రక్టోజ్‌లు ఉంటాయి. ఈ మూడు పదార్థాలు ఒక గ్రాముకు సమాన మోతాదులో క్యాలరీలను అంటే శక్తిని విడుదల చేస్తాయి. శరీరంలో అధికంగా శక్తి విడుదల కావడంతో అది కొవ్వుగా మారి పేరుకుపోతుంది. ఫలితంగా శరీరంలోని ప్రధాన భాగాలైన గుండె, కిడ్నీలతో పాటు కండరాలకు రక్తం సరఫరా సన్నగిల్లుతుంది. అంతే కాకుండా కొవ్వు పెరిగిపోవడంతో ఊబకాయం కూడా వచ్చేస్తుంది. శరీరంలో తీపి పదార్థాల వల్ల అధికశక్తి విడుదల అవుతున్నందున ఈ వ్యాధిని చక్కెర వ్యాధి లేదా మధుమేహ వ్యాధి అని పిలుస్తారు.

### డయాబెటిస్ 2 రకాలు

ప్రధానంగా డయాబెటిస్ రెండు రకాలు. అందులో ఒకటి టైప్-1 డయాబెటిస్, రెండోది టైప్-2 డయాబెటిస్. ఎక్కువ మందిలో కనిపించేది టైప్-2 డయాబెటిసే. హార్మోన్లలో మార్పుల వల్ల కొంతమంది గర్భిణుల్లో షుగర్ స్థాయులు పెరిగే అవకాశాలు ఉంటాయి. ఈ విధంగా గర్భధారణ సమయంలో డయాబెటిస్ రావడాన్ని జస్టేషనల్ డయాబెటిస్ అంటారు. టైప్-1 డయాబెటిస్: ఇది ఒక ఆటోఇమ్యూన్ వ్యాధి. అంటే రోగి శరీరంలోని రోగనిరోధక వ్యవస్థ ప్యాంక్రియాస్‌లోని ఇన్సులిన్ ఉత్పత్తి చేసే కణాలపై పొరపాటున దాడి చేసి, వాటిని నాశనం చేస్తుంది. దీంతో ఇన్సులిన్ ఉత్పత్తి తగ్గిపోయి శరీరంలో చక్కెర స్థాయులు పెరిగిపోతాయి. టైప్-1 డయాబెటిస్‌కు కచ్చితమైన కారణాలు చెప్పలేం. జెనెటికల్‌గా కానీ, కొన్ని రకాల ఇన్‌ఫెక్షన్ల కారణంగా కూడా ఈ వ్యాధి వచ్చే అవకాశం లేకపోలేదు. టైప్-2 డయాబెటిస్: ప్రస్తుతం ఉన్న డయాబెటిస్ రోగుల్లో 90 శాతం మంది టైప్-2 బాధితులే. జీవన విధానం, ఆహారపు అలవాట్ల కారణంగానే దీని బారినపడుతున్నారు. ప్యాంక్రియాస్ తగినంత ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయలేనప్పుడు లేదా ఉత్పత్తి అయిన ఇన్సులిన్ సమగ్రంగా వినియోగం కాకపోవడం వల్ల టైప్-2 డయాబెటిస్ వస్తుంది. అంతేకాకుండా ఊబకాయం వల్ల కూడా ఇది సంభవిస్తుంది. దీనివల్ల చిన్న రక్తనాళాలు, పెద్ద రక్తనాళాలు ప్రభావితం అవుతున్నాయి. మన భారతీయులకు ఇన్సులిన్ రెసిస్టెన్స్ అధికంగా ఉంటుంది. టైప్-2 డయాబెటిస్ కారణంగా సెంట్రల్ ఒబేసిటీ అధికంగా వస్తుంది. అంటే పొట్ట వద్ద ఎక్కువగా కొవ్వు పెరుగుతుంది. దీనివల్ల విసరల్ ఫ్యాట్ కూడా అధికంగా పేరుకుపోతుంది. ఇదిలా ఉండగా ఊబకాయం లేకుండా సన్నగా ఉన్నవారిలో కూడా డయాబెటిస్ వస్తున్నది. దానికి కారణం విసరల్ ఫ్యాట్ అనేది ఎక్కువగా ఉండటమే.

### డయాబెటిస్ రావడానికి ప్రధాన కారణాలు

వంశపారంపర్యంగా. జీన్ ఎన్విరాన్‌మెంట్ ఇంటరాక్షన్ (ఏపీ జెనెటిక్స్). వ్యాయామం లేకపోవడం. పిండి పదార్థాలు ఎక్కువగా, ప్రొటీన్‌లు తక్కువగా ఉన్న ఆహారం తీసుకోవడం.

జీన్ డైల్యూషన్ లేకపోవడం.. అంటే ఒకే తెగకు చెందిన వారిని వివాహం చేసుకోవడం వల్ల జన్యువులు మరింత బలపడతాయి. అదే ఒక తెగ వారు మరో తెగకు చెందిన వారిని వివాహం చేసుకోవడం వల్ల జీన్ డైల్యూషన్ జరుగుతుంది. జీన్ డైల్యూషన్ వల్ల డయాబెటిస్ ముప్పు తగ్గుతుంది. డయాబెటిస్ వల్ల తీవ్ర ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయి. ముఖ్యంగా కాలేయం, కిడ్నీ, గుండె లాంటి ప్రధాన అవయవాల వద్ద కొవ్వు పేరుకుపోతుంది. దీనివల్ల ఈ అవయవాలు దెబ్బతినే అవకాశం ఎక్కువగా ఉంటుంది. మన దేశంలో 10.5 శాతం ప్రివిలెన్స్ ఆఫ్ డయాబెటిక్ ఉండగా తెలంగాణలో 18 శాతంగా ఉంది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో అధికంగా ఉంటున్నది. డయాబెటిస్‌ను నియంత్రణలో పెట్టకపోతే అది రక్తనాళాలపై ప్రభావం చూపుతుంది. చిన్న రక్తనాళాలపై ప్రభావం చూపితే కళ్లు, కిడ్నీలు దెబ్బతింటాయి. పెద్ద రక్తనాళాలు ప్రభావితం అయితే గుండె, పాదాలు దెబ్బతింటాయి.

### అందుబాటులో ఉన్న చికిత్స

ఇప్పుడు కొత్తగా వచ్చే మందులు విసరల్ ఫ్యాట్, బరువు తగ్గడానికి బాగా పనిచేస్తున్నాయి. ఈ మందులతో 22 శాతం వరకు బరువును తగ్గించవచ్చు. ఈ విధంగా బరువు తగ్గితే డయాబెటిస్ రివర్సల్ గానీ, రెమిషన్ అవ్వడానికి అవకాశం ఉంది. సాధారణంగా బరువు తగ్గితే విసరల్ ఫ్యాట్ అనేది తగ్గుతుంది. అందువల్ల డయాబెటిస్ వల్ల వచ్చే కాంప్లికేషన్స్‌ను నివారించవచ్చు. హెల్త్ స్క్రీనింగ్ అనేది కనీసం 30 ఏండ్ల వయసు నుంచే మొదలుపెట్టాలి. ఎందుకంటే ఈ మధ్య కాలంలో 20 ఏండ్ల వారికీ డయాబెటిస్ వస్తున్నది. ప్రీ-డయాబెటిస్ నుంచి డయాబెటిస్ కిందకు మారడానికి సుమారు 4 సంవత్సరాల సమయం పడుతుంది. చాలా మందిలో ప్రీ-డయాబెటిస్‌లోనే గుండె సమస్యలు మొదలవుతాయి. అయితే ప్రీ-డయాబెటిస్‌లో నియమాలు పాటించినవారు రివర్సల్‌కు వెళ్లిపోతారు. పాటించని వారు

## బిజినెస్

### రుణాలు మాఫీ చేయిస్తామంటే నమ్మొద్దు..
### ప్రజల్ని అప్రమత్తం చేసిన ఆర్బీఐ

**ముంబై :** రుణాలను మాఫీ చేయిస్తామంటూ జరిగే తప్పుడు ప్రచారాలతో జాగ్రత్తని, ఇలాంటి మోసపూరిత హామీలను ఇచ్చే వ్యక్తులు, సంస్థలకు దూరంగా ఉండాలని ప్రజలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) అప్రమత్తం చేసింది. నేరుగా లేదా వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా అమాయకులను అక్రమార్కులు మోసం చేస్తున్నారని సోమవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో సెంట్రల్ బ్యాంక్ ఒకింత ఆందోళన వ్యక్తం చేసింది. 2023 డిసెంబర్‌లోనూ ఇదే తరహా సూచనను చేశామని గుర్తుచేసిన ఆర్బీఐ.. ఈ మోసాల వల్ల సాధారణ ప్రజానీకమేగాక, సక్రమంగా నడుస్తున్న దేశీయ రుణ వ్యవస్థ సైతం గాడితప్పే ప్రమాదం ఉందన్నది. ఆర్థిక సంస్థల్ని అస్థిరపర్చడమేగాక, డిపాజిటర్ల ప్రయోజనాలూ దెబ్బతింటాయన్నది. కాబట్టి బ్యాంకులు/బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)ల్లోని బకాయిలను రద్దు చేయిస్తామన్న మాటల్ని నమ్మి, ఎవరికి ఏవిధంగానూ సొమ్మును చెల్లించరాదని ప్రజలను కోరింది. అలాగే మాయమాటలతో ఇలాంటి మోసాలకు తెగబడితే చట్టప్రకారం కఠిన శిక్షలకు అర్హులవుతారని కేటుగాళ్లను రిజర్వ్ బ్యాంక్ ఈ సందర్భంగా హెచ్చరించింది.

### గోల్డ్ లోన్ తీసుకుంటున్నారా..?
### ఈ మూడు తప్పులు చేస్తే మీరు డేంజర్‌లో పడ్డట్లే..



బంగారం తాకట్టి పెట్టి లోన్ తీసుకోవడం అనేది ఇటీవల మరింత ఎక్కువైంది. ఖర్చులు పెరిగిపోతుండటంతో ఆర్థిక అవసరాల కోసం చాలామంది తమ ఇంట్లోని గోల్డ్‌ను తాకట్టి పెట్టి లోన్ తీసుకుంటున్నారు. మిగతా రుణాలకు చాలా ప్రాసెస్ అనేది ఉంటుంది. మంజూరు కావడానికి చాలా సమయం పడుతుంది. అదే గోల్డ్ లోన్ సులువుగా మంజూరు చేయడంతో పాటు పేపర్ ప్రక్రియ చాలా తక్కువగా ఉంటుంది. గంటలోనే బ్యాంక్ నుంచి ఈ రుణం సులభంగా పొందవచ్చు. దీంతో అత్యవసరంగా డబ్బులు అవసరమైనప్పుడు ఈ లోన్ తీసుకునేందుకు మొగ్గు చూపుతున్నారు. అంతేకాకుండా వడ్డీ కూడా చాలా తక్కువగానే ఉంటుంది.

**వడ్డీ శాతం చూసుకోండి**

ఇక ఒక్కో సంస్థ ఒక్కోలా వడ్డీ రేట్లను నిర్ణయిస్తూ ఉంటుంది. 7 శాతంతో మొదలై 29 శాతం వరకు కూడా వసూలు చేస్తున్నారు. దీంతో తక్కువ వడ్డీ ఉన్న సంస్థను ఎంచుకోండి. ఇక ప్రాసెసింగ్ ఫీజులు, వాల్యుయేషన్ ఛార్జీలు, హిడెన్ ఛార్జీల గురించి కూడా తెలుసుకోండి. ఇక సులభ రీపేమెంట్ ఆప్షన్ ఎంచుకోండి. ఈఎంఐ ద్వారా ప్రతీ నెలా చెల్లించడం లేదా బుల్లెట్ రీపేమెంట్‌ను సెలక్ట్ చేసుకోవడం లాంటివి చూసుకోవాలి. బుల్లెట్ రీపేమెంట్ ఆప్షన్ ద్వారా ఒకేసారి మొత్తం చివరిలో చెల్లించవచ్చు. దీంతో మీ ఖర్చులు, అవసరాలను బట్టి ఏది సెలక్ట్ చేసుకుంటారనేది నిర్ణయించుకోండి. అలాగే లోన్ టెన్యూర్ కాలం సరిగ్గా ఎంచుకోండి. 3 నుంచి 12 నెలల వరకు ఉంటుంది. దీనిని కొన్ని సంస్థలు 3 ఏళ్ల వరకు కూడా పొడిగిస్తాయి. దీంతో మీ అవసరాలకు తగ్గట్లు ఎంత కాలం అనేది నిర్ణయించుకోండి. గోల్డ్ తాకట్టు పెట్టే సమయంలో వీటన్నింటిని చెక్ చేసుకోండి. ఆ తర్వాతనే ఏ సంస్థ దగ్గర తీసుకోవాలనేది డిసైడ్ అవ్వండి.

# తరలిపోతున్న విదేశీ పెట్టుబడులు

**న్యూఢిల్లీ/ముంబై :** కరెన్సీ మార్కెట్‌లో డాలర్ ముందు రూపాయి వెలవెలబోతున్న నేపథ్యంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ).. డాలర్ల సమీకరణకున్న మార్గాలను అన్వేషిస్తున్నది. నానాటికీ బలహీనపడుతున్న రూపీతో దేశీయ ఫారెక్స్ రిజర్వులు (విదేశీ మారకద్రవ్య నిల్వలు) కరిగిపోతున్నాయి మరి. మరోవైపు అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంతో పశ్చిమాసియాలో నెలకొన్న సంక్షోభం.. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలను ఎగదోస్తున్నది. ఇది కూడా రూపాయిని అమ్మకాల ఒత్తిడికి గురిచేస్తున్నది. అందుకే దేశంలోని డాలర్ల నిల్వలను పెంచుకొనేందుకున్న మార్గాలను ఆర్బీఐ వెతుకుతున్నదని సంబంధిత వర్గాలు చెప్తున్నాయి. ఈ ఏడాది ఇప్పటిదాకా డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ 5.5 శాతం పడిపోయింది. ప్రస్తుతం ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయి వద్ద నిలిచింది.

**తరలిపోతున్న విదేశీ పెట్టుబడులు**

దేశీయ మార్కెట్ల నుంచి తరలిపోతున్న విదేశీ పెట్టుబడులు కూడా భారత ఫారెక్స్ రిజర్వులపై ఒత్తిడిని పెంచుతున్నాయి. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్ నెలల్లో భారతీయ స్టాక్ మార్కెట్ల నుంచి 19 బిలియన్ డాలర్ల పెట్టుబడులను విదేశీ మదుపర్లు ఉపసంహరించుకున్నారు. నిజానికి ఈ ఏడాది ఫిబ్రవరి ఆఖర్లో మునుపెన్నడూ లేనివిధంగా భారతీయ ఫారెక్స్ రిజర్వులు 728.5 బిలియన్ డాలర్లను తాకాయి. అయితే మిడిల్ ఈస్ట్ ఉద్రిక్తతల దెబ్బకు కేవలం 2 నెలల్లో 30 బిలియన్ డాలర్లు ఆవిరైపోయాయి. ఏప్రిల్ చివర్లో 698.5 బిలియన్ డాలర్లుగానే ఉన్నాయని ఆర్బీఐ లెక్కలు చెప్తున్నాయి. దేశీయ ఇంధన అవసరాలు దాదాపు 90 శాతం విదేశీ దిగుమతుల ద్వారానే తీరుతున్నాయి. దీంతో దిగుమతిదారుల నుంచి డాలర్లకు డిమాండ్ సహజంగానే ఉంటుంది. అయితే ఇప్పుడు గ్లోబల్ మార్కెట్‌లో క్రూడాయిల్ రేట్లు విజృంభిస్తుండటంతో డాలర్లకు గిరాకీ ఇంకా పెరిగింది. దీంతో రూపాయికి నష్టాలు తప్పట్లేదు. రూపీ నష్టాల నివారణకు ఆర్బీఐ అటు స్పాట్, ఇటు ఫార్వర్డ్ ఫారెక్స్



మార్కెట్ లావాదేవీల్లో జోక్యం చేసుకోవాల్సి వస్తున్నది. అయినప్పటికీ గల్ఫ్ వార్.. ఆశించినంత మేర అనుకూల ఫలితాలు అందకుండా చేస్తున్నది.

**ఇదీ సంగతి..**

దేశంలో డాలర్ల నిల్వలను పెంచేందుకు నాన్-రెసిడెంట్ ఇండియన్స్ నుంచి డాలర్ల డిపాజిట్లను స్వీకరించడం, భారతీయ ప్రభుత్వ బాండ్లలో పెట్టుబడులు పెడుతున్న విదేశీ మదుపర్లపై వేస్తున్న 5 శాతం ట్యాక్స్‌ను ఎత్తివేయడం అనే రెండు అంశాలను ఆర్బీఐ గట్టిగా పరిశీలిస్తున్నట్లు సమాచారం. డాలర్ డిపాజిట్ల స్కీమ్‌ను 2013లో చివరిసారిగా ఉపయోగించారు. తద్వారా అప్పట్లో అమెరికా వడ్డీరేట్లు సున్నాగా ఉన్న సమయంలో దాదాపు 26 బిలియన్ డాలర్లను సేకరించారు. కాగా, గత ఏడాది విదేశీ మదుపర్లు భారతీయ బాండ్లలో సుమారు 6.5 బిలియన్ డాలర్ల పెట్టుబడుల్ని పెట్టారు. కానీ ఈ ఏడాది ఆ ఉత్సాహం కనిపించడం లేదు. ఇప్పటిదాకా సుమారు 1.1 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వెనుకకుపోయాయి. ఇరాన్ యుద్ధం ఇందుకు ప్రధాన కారణంగా నిలుస్తున్నది. స్టాక్ మార్కెట్ల నుంచి తరలిపోతున్న పెట్టుబడులు కూడా ఇబ్బందికరంగా మారుతున్నాయి. ఈ ఏడాది దాదాపు 20.6 బిలియన్ డాలర్లు వెనుకకుపోయాయి. ఈ నేపథ్యంలో పన్ను ఎత్తివేత మదుపర్లలో మళ్లీ కొత్త జోష్‌ను నింపవచ్చని ఆర్బీఐ భావిస్తున్నట్లు తెలుస్తున్నది.

**ఫారిన్ కరెన్సీ ఆస్తులు డౌన్**

దేశీయ ఫారెక్స్ రిజర్వుల్లో కరెన్సీ ఆస్తులు పడిపోతుండటం కలవరపెడుతున్నది. బంగారం నిల్వలు పెరుగుతున్నప్పటికీ విస్తృత ప్రయోజనాలుండే ఫారిన్ కరెన్సీ అసెట్స్ (ఎఫ్‌సీఏ) క్షీణిస్తుండటం ప్రతికూలంగా మారుతున్నది. గత నెలాఖరుకల్లా ఇంచుమించుగా 550 బిలియన్ డాలర్లుగానే ఉన్నట్లు ఆర్బీఐ లెక్కలు చెప్తున్నాయి. కరెన్సీ మార్కెట్‌లో ఆకస్మిక ఒడిదుడుకులను ఎదుర్కొనేందుకు ఎఫ్‌సీఏనే అవసరం. అలాగే ముడి చమురు వంటి కీలక దిగుమతుల చెల్లింపులకు తక్షణమే ఉపయోగపడేది కూడా ఇవే. దేశ రుణ పరపతిని పెంచడమేగాక, మదుపర్లలో విశ్వాసాన్నీ ఇనుమడింపజేస్తుంది. అందుకే ఫారెక్స్ రిజర్వుల్లో ఎఫ్‌సీఏ వాటాను పెంచుకొనేందుకే ఆర్బీఐ ఆసక్తి కనబరుస్తూ ఉంటుంది. అయితే గల్ఫ్ ఉద్రిక్తతల నడుమ డాలర్ల డిమాండ్‌తో ఎఫ్‌సీఏ వేగంగా పడిపోతున్నదిప్పుడు. అయినప్పటికీ 11 నెలల దిగుమతులకు సరిపడా రిజర్వులున్నాయనే ఆర్బీఐ చెప్తున్నది.

**రూపీ@95.23**

డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ మరింతగా దిగజారి జీవనకాల కనిష్ఠానికి పడిపోయింది. సోమవారం మరో 39 పైసలు నష్టపోయి తొలిసారి 95 మార్కుకు ఎగువన 95.23 వద్ద ముగిసింది. 94.95 వద్ద మొదలై అంతకంతకూ బలహీనపడింది. కాగా, పశ్చిమాసియా సంక్షోభం కొనసాగుతున్న నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్‌లో పెరుగుతున్న ముడి చమురు ధరలు.. భారత్‌లో ద్రవ్యోల్బణం, ఆర్థిక మందగమనానికి దారితీయగలదన్న భయాలున్నాయి. బ్యారెల్ బ్రెంట్ ముడి చమురు ధర 110 డాలర్ల దగ్గర కదలాడుతున్నది. అంతకుముందు 126 డాలర్లకు వెళ్లిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కరెన్సీ మార్కెట్‌లో ఈ గుబులు స్పష్టంగా కనిపిస్తున్నది. గడిచిన 2 వారాల్లో 2.32 పైసలు పతనం కావడం గమనార్హం.

## తరచుగా ఉద్యోగాలు మారితే బ్యాంకులు రుణాలు ఇవ్వవా?

అత్యవసర పరిస్థితుల్లో ఎక్కువమంది పర్సనల్ లోన్ తీసుకుంటూ ఉంటారు. ఇటీవల ఇన్‌స్టంట్ పర్సనల్ లోన్ పేరుతో నిమిషాల వ్యవధిలోనే రుణాలను బ్యాంకులు, ఎన్‌ఎఫ్‌బీసీ సంస్థలు మంజూరు చేస్తున్నాయి. అవసరమైన డాక్యుమెంట్స్ అప్‌లోడ్ చేయగానే లోన్ అమౌంట్ నేరుగా బ్యాంక్ అకౌంట్లో జమ చేస్తున్నాయి. అయితే ఏదైనా రుణం తీసుకోవాలంటే సిబిల్ స్కోర్ కీలక పాత్ర పోషిస్తుంది. మినిమం క్రెడిట్ స్కోర్ 750 లేకుండా ఏ బ్యాంక్ రుణం ఇవ్వదు. ఒకవేళ ఇచ్చినా అధిక వడ్డీ రేటు ఫిక్స్ చేస్తాయి. ఇక క్రెడిట్ స్కోర్‌తో పాటు క్రెడిట్ హిస్టరీ కూడా రుణం మంజూరులో ముఖ్యపాత్ర పోషిస్తుంది. మీరు ఇంతకముందు తీసుకున్న రుణాలను కరెక్ట్‌గా చెల్లించారా.. ? లేదా? అనేవి చూస్తాయి. ఇక ఎక్కువ జీతం, కంఫర్ట్ కోసం చాలామంది రెగ్యూలర్‌గా కంపెనీలు మారుతూ ఉంటారు. ఇటీవల బ్యాంకులు ఉద్యోగాన్ని కూడా రుణం మంజూరులో ప్రయారిటీగా తీసుకుంటున్నాయి. స్థిరంగా ఉద్యోగాలు చేసేవారికి లోన్లు త్వరగా మంజూరు అవుతాయి. ఎక్కువగా ఉద్యోగాలు మారుతుంటే ప్రక్రియ ఆలస్యం అవుతుంది. మీరు ఉద్యోగం మారిన సమయంలో కొత్త ఉద్యోగాన్ని బ్యాంకులు సెటిలింగ్ ఇన్ పీరియడ్‌గా పరిగణిస్తాయి. మీరు ఉద్యోగంలో సెటిల్ అయ్యేంతవరకు బ్యాంకులు రుణం మంజూరు చేసేందుకు ఆసక్తి చూపవు. తరచుగా మీరు ఉద్యోగాలు మారుతుంటే పర్సనల్ లోన్ పొందటంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఇక మీరు పనిచేసే ఇండస్ట్రీలో ఉద్యోగ మార్పు రేటు ఎక్కువగా ఉన్నా బ్యాంకులు లోన్ ఇచ్చేందుకు ఆలోచిస్తాయి. ఇక స్టార్టప్ కంపెనీల్లో చేసేవారికి కూడా త్వరగా రుణాలు మంజూరు కావు. అదే ఎంఎన్‌సీ కంపెనీల్లో చేస్తుంటే రుణాలు




వెంటనే వస్తాయి. ఇక ప్రొబేషన్ పీరియడ్‌లో ఉన్నవారికి రుణాలు బ్యాంకులు ఇవ్వవు. మీ దరఖాస్తును రిజెక్ట్ చేసే అవకాశం ఉంటుంది. ప్రొబేషన్ కాలాన్ని అనిశ్చితి కాలంగా బ్యాంకులు పరిగణిస్తాయి. అందుకే రుణాలు ఇచ్చేందుకు వెనకడుగు వేస్తాయి. ఇక కాంట్రాక్ట్, ఫ్రీలాన్స్ ఉద్యోగాలు చేసేవారికి కూడా రుణాలు అందించవు. మీరు ఒకే సంస్థలో ఎక్కువకాలం పనిచేయడం, జీతంలో పెరుగుదల నమోదు అయితే రుణాలు వేగంగా అందిస్తాయి. మీరు ఏదైనా కొత్త ఉద్యోగం చేరితే వెంటనే రుణం కోసం దరఖాస్తు చేసుకోవద్దు. మినిమం ఆరు నెలల పాటు వేచి ఉండటం మంచిది. అంత్యకాకుండా సిబిల్ స్కోర్, క్రెడిట్ హిస్టరీ చూసుకోండి. ఆ తర్వాతనే రుణాల కోసం దరఖాస్తు చేసుకోవడం మంచిది.

## స్పోర్ట్స్

# పంత్‌పై కెప్టెన్సీ భారం..
# స్వేచ్ఛగా ఆడనిస్తేనే లక్నోకు మంచిది..!

ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ నాయకుడిగా, ఆటగాడిగా రిషబ్ పంత్ విఫలమవుతున్నాడు. కెప్టెన్సీ భారం వల్లనే పంత్ తన సహజ స్టయిల్లో ఆడలేకపోతున్నాడని మాజీలు అంటున్నారు. ముంబై ఇండియన్స్‌పై పంత్ సారథిగా తేలిపోయాడని కామెంటేటర్ షాన్ పొలాక్ మండిపడ్డాడు. ఈ నేపథ్యంలో పంత్‌ను కెప్టెన్‌గా తప్పించాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. మాజీ ఆటగాళ్లు మనోజ్ తివారీ, రోహన్ గవాస్కర్‌లు అతడిని సారథిగా తప్పించాలని లక్నో యాజమాన్యానికి సలహా ఇచ్చారు. పద్దెనిమిదో సీజన్ మెగా వేలంలో రూ.27.25 కోట్ల రికార్డు ధరకు లక్నో గూటికి చేరిన పంత్ స్థాయికి తగ్గట్టు ఆడడం లేదు. కెప్టెన్‌గానూ దారుణంగా విఫలమవతున్నాడీ టీమిండియా స్టార్. అతడి సారథ్యంలో ఎల్ఎస్‌జీ 23 మ్యాచుల్లో కేవలం ఎనిమిదింటిలోనే గెలుపొందింది. పంతొమ్మిదో సీజన్‌లో లక్నో అట్టడుగున నిలవడంలో పంత్ వైఫల్యాన్ని కొట్టిపారేయలేం. అందుకని.. అతడని సారథిగా తప్పించి బ్యాటర్‌గా స్వేచ్ఛగా ఆడేలా చూడాలని రోహన్ గవాస్కర్, మనోజ్ తివారీలు యజమాని సంజీవ్ గొయెంకాకు సూచించారు. 'ఒకానొక ఇంటర్వ్యూలో పంత్ లక్నోకు 10 -



15 ఏళ్లు ఆడాలని.. పలు టైటిళ్లు గెలవాలని కోరుకుంటున్నానని సంజీవ్ గొయాంకా అన్నారు. అలాంటప్పుడు కొందరు ఆటగాళ్లను ఒత్తిడి పడకుండా చూడాలి. పంత్‌ను కెప్టెన్‌గా కొనసాగించాలా? వద్దా? అనేది లక్నో యాజమాన్యం నిర్ణయించుకోవాలి. విధ్వంసక ఆటగాడైన పంత్‌ను బ్యాటర్‌గా ఆడించాలి. ఎందుకంటే ఆకాశమే హద్దుగా చెలరేగి.. ఒంటిచేత్తో మ్యాచ్ గమనాన్ని మార్చగల సత్తా అతడి సొంతం. అయితే.. జట్టు ప్రదర్శన బాగా లేనప్పుడు ఆ ఒత్తిడి కెప్టెన్‌పై పడుతుంది. కాబట్టి పంత్‌ను కెప్టెన్‌గా తప్పించి స్వేచ్ఛగా ఆడేలా చూడాలి' అని క్రిక్‌బజ్‌తో గవాస్కర్ వెల్లడించాడు. మనోజ్ తివారీ మాట్లాడుతూ పంత్‌కు సారథ్యమిచ్చి.. అతడిలోని బ్యాటర్‌ను మనం మిస్సవుతున్నామని అన్నాడు. 'కెప్టెన్సీ ఒత్తిడిలో పంత్ దూకుడైన ఆటను మనం కోల్పోతున్నాం. అంతర్జాతీయ క్రికెట్లో, ఐపీఎల్‌లో ఒకప్పుడు దంచేసిన అతడు.. పంతొమ్మిదో సీజన్‌లో పరుగులే చేయడం లేదు. సో.. కెప్టెన్సీ భారం నుంచి విముక్తి లభిస్తే పంత్ తన స్టయిల్లో చెలరేగుతాడు. అది లక్నో జట్టుకు ఎంతో మంచిది' అని తివారీ వెల్లడించాడు. ఐపీఎల్ 19లో ఇప్పటివరకూ ఆడిన 7 మ్యాచుల్లో ఏడింటా ఓడిన లక్నో ప్లే ఆఫ్స్ రేసు నుంచి దాదాపు నిష్క్రమించినట్టే.

### నన్ను నేను టీ20 బ్యాటర్‌గా భావించలేదు..
### తండ్రినయ్యాక చాలా మారాను..!

ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్‌లో భారీ శతకంతో మెరిసిన కేఎల్ రాహుల్(ఖూ ఘుష్రబశ్రీ) పొట్టి క్రికెట్‌లో సంచలనంగా మారాడు. ఢిల్లీ క్యాపిటల్స్ విజయాల్లో కీలకమవుతూ నిఖార్సైన టీ20 బ్యాటర్‌గా ప్రశంసలు అందుకుంటున్న రాహుల్.. తనను తాను టీ20 బ్యాటర్ అని ఎప్పుడూ అనుకోలేదని బాంబ్ పేల్చాడు. మంగళవారం సొంతడ్డపై చెన్నై సూపర్ కింగ్స్‌తో మ్యాచ్‌కు ముందు ఈ డాషింగ్ బ్యాటర్ టెస్టు ఆటగాడిగా తనపై పడిన ముద్ర నుంచి బయటపడిన తీరును పంచుకున్నాడు. పంతొమ్మిదో సీజన్‌లో దంచేస్తున్న కేఎల్ రాహుల్ పదేళ్ల క్రితం నాటి రోజులను గుర్తు చేసుకున్నాడు. ఒకప్పుడు తాను టెస్టు ప్లేయర్‌గానే కొనసాగానని.. కానీ, ఇప్పుడు టీ20ల్లో రాణిస్తున్నాని చెప్పాడు. సీఎస్కేతో మ్యాచ్‌కు ముందు జియోస్టార్ సూపర్ స్టార్స్ షోలో మాట్లాడిన రాహుల్.. 'పదేళ్ల క్రితం నేను టీ20 జట్టులో చోటుకు కొంత దూరంలో కూడా లేను. నాకు నేను టీ20 బ్యాటర్ అని ఎప్పుడూ భాచించలేదు. అదే సమయంలో వైట్ బాల్ క్రికెట్‌లో మంచి ప్లేయర్‌ను అని కూడా అనుకోలేదు. ఎందుకంటే నాపై టెస్టు క్రికెటర్ అనే ముద్ర ఉండేది. అయితే.. మిగిలిన ఫార్మాట్లలోనూ నిరూపించుకునేందుకు నేను వైట్‌బాల్ ఆటపై దృష్టి పెట్టాను. ఇప్పుడు ఈస్థాయికి చేరుకోవడం గర్వంగా ఉంది. ఈ సుదీర్ఘ



ప్రయాణంలో నేను తప్పులు చేశాను. అదే సమయంలో కొన్ని చిరస్మరణీయ ఇన్నింగ్స్‌లు ఆడాను' అని పేర్కొన్నాడు.

### బుమ్రా ఫెయిలూర్‌కు కారణమిదే: రవిశాస్త్రి



ఐపీఎల్-2026లో టీమిండియా పేస్ గుర్రం, ముంబై ఇండియన్స్ స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా పేలవ ఫామ్ కొనసాగుతోంది. సోమవారం లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లోనూ బుమ్రా విఫలమయ్యాడు. తన శైలికి విరుద్ధంగా భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. జస్ప్రీత్ తన నాలుగు ఓవర్ల కోటాలో 11.20 ఏకానమీ రేటుతో ఏకంగా 45 పరుగులు సమర్పించుకున్నాడు. ఈ సీనియర్ పేసర్ కనీసం ఒక్క వికెట్ కూడా సాధించలేకపోయాడు. ఈ ఏడాది సీజన్‌లో బుమ్రా మొత్తంగా కేవలం మూడు వికెట్లు మాత్రమే పడగొట్టాడు. ప్రతీ సీజన్‌లో పర్పుల్ క్యాప్ రేసులో ఉండే బుమ్రా.. ఈసారి ఇలాంటి ప్రదర్శన చేయడం క్రికెట్ వర్గాల్లో తీవ్ర చర్చానీయాంశమైంది. ఈ నేపథ్యలో టీమిండియా మాజీ హెడ్‌కోచ్ రవిశాస్త్రి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నిరంతరాయంగా మ్యాచ్‌లు ఆడటం వల్ల బుమ్రాపై వర్క్‌లోడ్ పెరిగిందని ఆయన అభిప్రాయపడ్డారు. అధిక పనిభారం వల్లే బుమ్రా రాణించలేకపోతున్నాడని శాస్త్రి చెప్పుకొచ్చారు. "బుమ్రా గత 12 నెలలుగా అవిరామంగా క్రికెట్ ఆడుతున్నాడు. ఈ భారీ వర్క్‌లోడ్‌తో అతడు ఐపీఎల్‌లో అడుగుపెట్టాడు. అతడు శారీరకంగా, మానసికంగా అలిసిపోయినట్లు కన్పిస్తున్నాడు. అతడు పేలవ ప్రదర్శనకు ఇది ప్రధాన కారణం. ముంబై ఇండియన్స్ బుమ్రా పట్ల జాగ్రత్త వహించాలి. రాబోయే రెండు ఏళ్లలో భారత జట్టు బిజీ షెడ్యూల్‌తో గడపనుంది. పలు టెస్టు సిరీస్‌లు, అలాగే వన్డే ప్రపంచ కప్ వంటి కీలక టోర్నమెంట్లు జరగనున్నాయి. బుమ్రా భారత జట్టకు చాలా కీలకం కాబట్టి, ముంబై మేనేజ్‌మెంట్ అతడిని చాలా జాగ్రత్తగా చూసుకోవాలి అని" ఛాంపియన్స్ వాలీ కామెంటరీ కార్యక్రమంలో రవిశాస్త్రి పేర్కొన్నారు.

# 'తండ్రి లాంటి వ్యక్తిని కోల్పోయా' మోహన్ బాబు ఎమోషనల్




టాలీవుడ్ నటుడు, హీరో మోహన్ బాబు ప్రస్తుతం నాని హీరోగా వస్తోన్న ది ప్యారడైజ్ మూవీలో కనిపించనున్నారు. ఈ చిత్రంలో విలన్ పాత్రలో అభిమానులను మెప్పించనున్నారు. ఇటీవలే మోహన్ బాబు క్యారెక్టర్ సంబంధించిన గ్లింప్స్ రిలీజ్ చేశారు. ఇందులో మోహన్ బాబు లుక్ అదిరిపోయింది. దాదాపు 32 ఏళ్ల తర్వాత విలన్ పాత్రలో కనిపించనుండడంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ఈ సినిమా ఆగస్టు 21 ప్రేక్షకుల ముందుకు రానుంది. సినిమా సంగతి పక్కనపెడితే మోహన్ బాబు డైరెక్టర్స్ డే 2026 ఈవెంట్‌కు హాజరయ్యారు. దివంగత దర్శకుడు దాసరి నారాయణరావు జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్ బాబు ఆసక్తికర కామెంట్స్ చేశారు. దాసరి నారాయణరావును తలచుకుని ఎమోషనలయ్యారు. ఆయనతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన బర్త్ డేను మనం సెలబ్రేట్ చేసుకున్నప్పటికీ.. చాలా బాధకరమైన రోజేనని అన్నారు. తండ్రి లాంటి వ్యక్తిని నేను కోల్పోయాననే బాధ నాకు జీవితమంతా ఉంటుందని తెలిపారు. ఎక్కడో ఉన్న నన్ను ఇండస్ట్రీకి తీసుకువచ్చి మోహన్‌బాబుగా ఈ స్థాయికి తీసుకొచ్చారని భావోద్వేగానికి గురయ్యారు. ఈ జనరేషన్ వాళ్లకు చాలామందికి డైరెక్టర్ అనే పదానికి అర్థం తెలియదు.. దర్శకుడు అనే పదానికి సరైన అర్థం చెప్పిన ఏకైక వ్యక్తి దాసరి నారాయణరావుగారే అన్నారు.

# క్రిస్టోఫర్ నోలన్ 'ద ఒడిస్సీ' తెలుగు ట్రైలర్



క్రిస్టోఫర్ నోలన్ పేరు చెబితే మూవీ లవర్స్ ఎగ్జైట్ అయిపోతారు. ఎందుకంటే ఈ దర్శకుడు తీసే సినిమాలకు సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. ఒక పట్టానా అర్థం కావనే కామెంట్స్ వినిపిస్తాయి గానీ సూపర్ హిట్ అవడంతో పాటు వేల కోట్ల కలెక్షన్స్ గ్యారంటీ. ఈయన చేసిన లేటెస్ట్ మూవీ 'ద ఒడిస్సీ'. జూలై 17న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. ఈ క్రమంలోనే తాజాగా తెలుగు ట్రైలర్ కొత్తది రిలీజ్ చేశారు. ఇది విజువల్ వండర్‌లా ఉంటూ మూవీపై హైప్ పెంచుతోంది. ఒడియన్ అనే రాజు జీవితం ఆధారంగా ఈ సినిమా తీశారు. ఇందులో ఒడియన్ పాత్రలో మ్యాట్ డామన్, పెనెలోపీగా అన్నా హాత్వే, టెలిమాకస్‌గా టామ్ హోలండ్ కనిపించనున్నారు. రాబర్ట్ ప్యాటిన్‌సన్, ఛార్లెజ్ థెరోన్ కూడా కీలక పాత్రలు చేశారు. ఇంగ్లీష్‌తో పాటు భారతీయ భాషల్లోనూ ఈ మూవీని డబ్బింగ్ చేసి రిలీజ్ చేయబోతున్నారు. పూర్తిగా ఐమ్యాక్స్ కెమెరాలతో మొత్తం షూటింగ్ పూర్తి చేయడం విశేషం. ట్రైలర్ బట్టి చూస్తే ఒడియన్ అనే రాజు, ఓ యుద్ధంలో పాల్గొనేందుకు తన రాజ్యాన్ని, భార్య కొడుకుని వదిలి మరో చోటకు వెళ్తాడు. యుద్ధం గెలిచి తిరిగొస్తుంటే సముద్రంలో ఇతడి సైన్యం ప్రయాణిస్తున్న ఓడ ప్రమాదానికి గురవుతుంది. కానీ ఒడియన్ రాజు ప్రాణాలు దక్కించుకుంటాడు. తర్వాత ఏమైంది? భార్య-కొడుకుని కలిశాడా అనేది మిగతా స్టోరీ. ప్రాచీన కవి హోమర్ రాసిన 'ద ఒడిస్సీ' పుస్తకం ఆధారంగా ఈ సినిమాని తెరకెక్కించారు.



# 'జన నాయగన్'కి శాపమే వరమైంది.. కనక వర్షం గ్యారెంటీ!

ఏది జరిగినా మన మంచికే అనుకునే మనసు ఉంటే...ప్రతి కష్టం ఒక పాఠం అవుతుంది... ప్రతి ఓటమి ఒక అవకాశంగా మారుతుంది. ఇప్పుడు దళపతి విజయ్ విషయంలో ఇదే జరిగింది. ఎన్నికల ముందు ఆయనకు వరుస ఇబ్బందులు ఎదురయ్యాయి. భార్య సంగీతతో విడాకులు వివాదం.. మరోవైపు ప్రచారంలో తొక్కిసలాటలు, ఇంకోవైపు తన చివరి చిత్రం విడుదల వాయిదా పడడం.. ఇవన్నీ తట్టుకొని అలుపెరగకుండా ప్రచారం చేసి.. చివరకు రాజకీయ ప్రభంజనం సృష్టించాడు. తమిళనాడు రాష్ట్రానికి ఆయన సీఎం అయ్యే అవకాశముంది. ఒకవేళ అదే జరిగితే ఆయన ముఖ్యమంత్రి అయిన తర్వాత విడుదలవుతున్న ఏకైక సినిమా 'జన నాయగన్' కాబట్టి.. బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురవడం కూడా ఖాయమే.

**ఆలస్యమే అమృతం..**

ఆలస్యం అయితే అమృతం కూడా విషం అవుతుందంటారు. నిజమే కానీ 'జన నాయగన్' విషయంలో మాత్రం ఆలస్యమే అమృతం అయ్యేలా ఉంది. ఈ ఏడాది సంక్రాంతికి ఈ సినిమా విడుదల కావాల్సింది. కానీ పలు కారణాలతో వాయిదా పడింది. ఎన్నికల ముందు రిలీజ్ అయితే.. కొంతవరకు పొలిటికల్ కెరీర్‌కి కూడా ప్లస్ అవుతుందని విజయ్ భావించాడు. కానీ అది జరగలేదు. వాయిదా పడడమే కాదు.. అందులోని కొన్ని సన్నివేశాలు కూడా లీకయ్యాయి. ఓటీటీ బిజినెస్ కూడా చేజారిపోయింది. ఇక జన నాయగన్ రిలీజ్ అవుతుందో లేదో అని చాలా మంది అనుకున్నారు. కానీ నిన్నటి ఫలితాలు అందరి అంచనాలను తలకిందులు చేసింది. 108 స్థానాల్లో టీవీకే పార్టీ గెలిచి.. ప్రభుత్వ ఏర్పాటు దిశగా అడుగులు వేస్తోంది. విజయ్ సీఎం అయిన తర్వాత జననాయగన్ విడుదల అవ్వడం ఖాయం. అప్పుడు ఈ సినిమాకు వచ్చే హైప్, క్రేజ్ వేరే లెవెల్ ఉంటుంది.

# ఎట్టకేలకు శుభవార్త చెప్పిన పటాస్ ప్రవీణ్



తెలుగులో రియాలిటీ షోలతో చాలాజంటలు పాపులారిటీ సంపాదించాయి. అలాంటి వాటిలో ప్రవీణ్-ఫైమా జోడీ ఒకటి. కలిసి స్కిట్స్ చేశారు. యూట్యూబ్ వ్లాగ్స్ కూడా చేశారు. ఒకరిపై ఒకరు ప్రేమ చూపించారు. దీంతో వీళ్లిద్దరూ ప్రేమలో ఉన్నారు. త్వరలో పెళ్లి చేసుకుంటారేమో అని అంతా అనుకున్నారు. కానీ ఫైమా తన జీవితంలో ప్రవీణ్ అనే మరో వ్యక్తి ఉన్నాడని అతడే తన ప్రియుడి అని సోషల్ మీడియాలో వెల్లడించింది. ఫైమాతో కలిసి నటించిన ప్రవీణ్ విషయానికొస్తే ఇప్పుడు మరో నటితో నిశ్చితార్థం చేసుకుని షాకిచ్చాడు. పలు ఆల్బమ్ సాంగ్స్‌లో చేసిన వంశిత అనే అమ్మాయితో పటాస్ ప్రవీణ్ ఎంగేజ్‌మెంట్ చేసుకున్నాడు. ఇందుకు సంబంధించిన ఫొటోలని తన సోషల్ మీడియా ఖాతాల్లో షేర్ చేశాడు. దీంతో తోటి కమెడియన్స్ కొత్త జంటకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. త్వరలో పెళ్లి వార్త కూడా చెప్పే అవకాశముంది. ప్రవీణ్ పెళ్లి చేసుకోబోతున్న వంశిత.. బంధువుల అమ్మాయి అని అంటున్నారు. పటాస్ ప్రవీణ్ విషయానికొస్తే చిన్నప్పుడే తల్లిని కోల్పోయాడు. నాలుగేళ్ల క్రితం బ్రెయిన్ ట్యూమర్‌తో తండ్రి కూడా చనిపోయాడు. ఇతడికి ఓ అన్న ఉన్నాడు. ఇప్పుడు పెళ్లి చేసుకోబోతున్నాడు.

# 'టాక్సిక్'లో బోల్డ్ సీన్స్ వివాదం కియారా అద్వానీ క్లారిటీతో పుకార్లకు చెక్



కన్నడ స్టార్ యష్ హీరోగా తెరకెక్కుతున్న భారీ యాక్షన్ డ్రామా 'టాక్సిక్' చుట్టూ గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్న కియారా అద్వానీ పాత్రకు సంబంధించిన బోల్డ్ సన్నివేశాలపై వచ్చిన వార్తలు హాట్ టాపిక్‌గా మారాయి. సినిమాలో తనపై చిత్రీకరించిన కొన్ని హాట్ సీన్స్‌ను తొలగించమని లేదా మార్చాలని కియారా మేకర్స్‌ను కోరిందన్న ప్రచారం విస్తృతంగా జరిగింది. టీజర్‌లో కనిపించిన గ్లామరస్ విజువల్స్ కారణంగా ఈ వార్తలకు మరింత ఊపు వచ్చింది. దీంతో సినిమాలో ఘాటైన సన్నివేశాలు ఎక్కువగా ఉంటాయన్న అంచనాలు ప్రేక్షకుల్లో పెరిగాయి. అయితే ఈ మొత్తం ప్రచారంపై కియారా అద్వానీ స్వయంగా స్పందిస్తూ స్పష్టమైన క్లారిటీ ఇచ్చింది. తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ వేదికగా స్పందించిన ఆమె.. "నేను ఎలాంటి సన్నివేశాల విషయంలోనూ మార్పులు కోరలేదు. సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం పూర్తిగా నిరాధారమైన పుకార్లే" అని పేర్కొంది. దీంతో ఈ వివాదానికి పూర్తిగా తెరపడినట్లైంది. ఈ చిత్రం టీజర్ విడుదలైనప్పటి నుంచి కియారా పాత్ర చుట్టూ భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆమె లుక్, స్క్రీన్ ప్రెజెన్స్ ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో పాటు, సినిమా కథపై కూడా ఆసక్తిని పెంచింది. అయితే అధికారిక సమాచారం లేకుండానే పుట్టుకొచ్చిన ఊహాగానాలు ఒక్కసారిగా వైరల్ కావడం ఈ ఘటన ద్వారా మరోసారి స్పష్టమైంది. ఇక ఈ భారీ ప్రాజెక్ట్‌ను ప్రతిభావంతురాలైన దర్శకురాలు గీతూ మోహన్ దాస్ తెరకెక్కిస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మితమవుతున్న ఈ సినిమా ప్రారంభం నుంచే భారీ అంచనాలను సొంతం చేసుకుంది. యష్ -- కియారా కాంబినేషన్ కూడా సినిమాపై మరింత హైప్‌ను తీసుకొచ్చింది. మొదట ఈ చిత్రాన్ని జూన్ 4న విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేశారు. అయితే కొన్ని కారణాల వల్ల రిలీజ్ వాయిదా పడింది. ప్రస్తుతం కొత్త విడుదల తేదీని త్వరలో ప్రకటించనున్నట్లు సమాచారం. అభిమానులు ఈ అప్డేట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సోషల్ మీడియా యుగంలో ధృవీకరించని వార్తలు ఎంత వేగంగా వ్యాప్తి చెందుతాయో 'టాక్సిక్' వివాదం మరోసారి నిరూపించింది. అధికారిక ప్రకటనలు లేకుండా వచ్చే వార్తలను నమ్మడంలో జాగ్రత్త అవసరమని ఈ సంఘటన సూచిస్తోంది .

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com